నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం డిసెంబర్ 12, 2024 www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వరంగల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాసర్ల రాజు కుమారుడు సిద్ధార్థ- యామిని నూతన దంపతులను పద్మశాలి సంఘం జాతీయ నాయకులు ఈగ మల్లేశం ఆశీర్వదించారు. పీడీఆర్ గార్డెన్స్‌కు హాజరై నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ , పద్మశాలి సంఘం జాతీయ నాయకులు ఈగ మల్లేశం పలువురు కలిసి వారిని ఆశీర్వదించారు. వీరితోపాటు బాల్నే శరత్ బాబు, బేతి అశోక్ బాబు, సిలువేరు కుమార స్వామి, కరిమిళ్ళ సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

దుర్గా జిన్నింగ్ మిల్లుకు నోటీస్..

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండలోని దుర్గా కాటన్ మిల్లులో నిబంధనలను అతిక్రమించి సీసీఐ కొనుగోలు చేసిన లోపాలను మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్ రావు మిల్లుకు వివరణ కోరుతూ బుధవారం నోటీసు జారీ చేశారు. బుధవారం ఓ పత్రికలో వెలువడిన దుర్గా కాటన్ మిల్లులో దోపిడి అనే కథనంపై పత్తి సేకరణ నిబంధనలను, ఎంఎస్‌పీ కార్యకలాపాలను రైతుల నుండి అక్రమ తగ్గింపులను చేయడానికి గుర్తిస్తూ దుర్గా కాటన్ మిల్లుపై నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన నోటీసు జారీ చేసి 24 గంటల్లో వివరణ కోరినట్లు చెప్పారు. ప్రతికూల వార్తలకు సంబంధించిన వివరణాత్మక వివరణను సమర్పించడానికి లేనిక్రమంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్య తీసుకోనునట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా జరిగిన అయ్యప్ప ఉత్సవం..

పంబారట్టులో భక్తిని చాటుకున్న స్వాములు

నవతెలంగాణ-వర్ధన్నపేట



అయ్యప్ప స్వాములు మాలదారులతో కలిసి ఆడి పాడుతూ పంబారట్టు కార్య క్రమం వైభవో పేతంగా నిర్వ హించారు. స్వామిఏ శరణ మయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాములు బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద రాజరాజేశ్వర ఆలయం నుంచి అయ్యప్ప స్వామి ఉత్సవవిగ్రహాన్ని గ్రామంలో పురవీధుల గుండా ఊర చెరువు వద్ద పంబారట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాలధారణలో ఉన్న అయ్యప్ప స్వాములు ఆడిపాడుతూ ఇల్లంద గ్రామ పురవీధుల గుండా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో నగర సంకీర్తనతో ఊర చెరువు వద్దకు తీసుకెళ్లారు. దారి పొడవునా మహిళలు, గ్రామ భక్తులు పెద్ద ఎత్తున మంగళహారతులతో శోభయాత్రకు స్వాగతం పలికారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊర చెరువు లోని గంగమ్మ చెంతలో అభిషేకాలు నిర్వహించారు. పంబారట్టు అనంతరం శ్రీలక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల వద్ద ఊట్ల పెద్దిరెడ్డి, పెంచాల కుమారస్వామిలు మహా అన్నదానం నిర్వహించారు.

ఆత్మగౌరవ ప్రతి రూపమే తెలంగాణ తల్లి విగ్రహ రూపం

మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

బహుజన కులాల మహిళల అస్తిత్వ ఆత్మగౌరవ ప్రతిరూపమే నేటి తెలంగాణ తల్లి విగ్రహ రూపమని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు కవులను, కళాకారులను అరుదైన గౌరవంతో ప్రతిష్టాత్మక పురస్కారాలను అందిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విగ్రహ ఏర్పాటును యావత్ తెలంగాణ మహిళ తల్లుల రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుజన సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్‌ఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి



మత్స్య సహకార సంఘం మండల కమిటీని బుధవారం మత్స్య సహకార సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావుల రాజు, యూత్ అధ్యక్షులుగా పిట్టల రాజు, మహిళా అధ్యక్షురాలుగా బాషబోయిన మాధవీలు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గం మాట్లాడారు. ఈఎన్నికకు సహకరించిన ముదిరాజ్ కుల సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

డీవైఎస్‌వో సత్యవాణి




నవతెలంగాణ- చెన్నారావుపేట

విద్యార్థులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని డీవైఎస్‌ఓ సత్యవాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ రెండవ రోజు పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలలో మండలంలోని పలు గ్రామాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ెండవ రోజు పోటీలకు ముఖ్యఅతిథిగా డీవైఎస్‌ఓ సత్యవాణి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తుందన్నారు. క్రీడల ద్వారా సమిష్టి భావన పెంపొందుతుందని, సహకార స్ఫూర్తి అలవడుతుందని, గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు ఉత్సాహంతో గ్రామ, మండలస్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్నారని, ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సంగెం



జర్నలిస్టుల పై దాడి చేసిన మాజీ పార్లమెంటు సభ్యుడు, నటుడు మోహన్ బాబు, తన అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు పులి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వార్తల కవరేజీ కోసం వెళ్లిన మీడియా మిత్రులపై మోహన్ బాబు దాడి చేసి గాయపరిచారని, తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నటుడు, నాయకుడు మీడియా మిత్రులపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో పాటు కెమెరాలను ధ్వంసం చేయడం మీడియా సంస్థలపై కూడా దాడి చెసినట్లేనన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన నటుడు మోహన్ బాబు మీడియా మిత్రులపై దాడి చేయడం సభ్య సమాజం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుందని, దాడిలో గాయపడిన రంజిత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు .

మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే డివిజన్‌పై ధాటవేత..

లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:



కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో సమగ్ర ఇంజిన్, కోచ్, వ్యాగన్‌ల ఉత్పత్తి యూనిట్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర రైల్వే అశ్విని వైష్ణవ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నోత్తరాల సమయంలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారా ? రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారా ? బైపాస్ లైన్ నిర్మాణంలో రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రస్తావించారు. దీంతో స్పందించిన కేంద్ర మంత్రి కాజీపేట మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో సమగ్ర కార్యాచరణతో కూడిన పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైల్వే డివిజన్ విషయంలో 'కడియం' ప్రశ్నకు సమాధానమిస్తూ గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో పోలిస్తే ప్రస్తుతం రూ.5 వేల కోట్లపై చిలుకు నిధులు తెలంగాణ రాష్ట్రానికి రైల్వే పనుల కోసం కేటాయించామన్నారు. రైల్వే అభివృద్ధి విస్తరణ ప్రస్తుతం సునాయాసంగా జరుగుతున్నందున ఆఅంశం ఆలోచించడం లేదన్నారు. దీంతో కాజీపేట రైల్వే డివిజన్ విషయంలో మంత్రి ధాటవేత ధోరణి అవలంభించారు. బైపాస్ రైల్వే లైన్‌లు వ్యవసాయ రంగ కార్యకలాపాలకు అవరోధంగా నిలుస్తూ రైతులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎంపీ వివరించారు. నష్కల్ నుండి హసన్‌పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి బైపాస్ రీ అలైన్‌మెంట్ జరపాలని కోరారు. అలైన్‌మెంట్‌లో రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయమై మంత్రి వివరణనిస్తూ గౌరవ పార్లమెంటు సభ్యురాలు ఈవిషయంలో చేసే సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని హామీనిచ్చారు. కాజీపేట స్టేషన్ ప్లాట్‌ఫామ్‌ల విస్తరణ అంశంపై మంత్రి స్పందిస్తూ జాతీయ కార్యాచరణలో భాగంగా చేపట్టిన అమృత్ తరహా అభివృద్ధిని అమలు పరుస్తున్నామన్నారు.

బల్దియాలో.. నిధులు నిల్.. ఖర్చులు ఫుల్ ..!

కాంట్రాక్టర్లకు చెల్లించాల్సినవి రూ.20 కోట్లు పెండింగ్

దురుసుగా ప్రవర్తిస్తున్న కొంత మంది కాంట్రాక్టర్లు

అగమ్యగోచరంగా అకౌంటెంట్ అధికారుల విధులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగర పాలక సంస్థ లో ఆదాయం అంతంత మాత్రమే ఉండడంతో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో ఆలస్యం అవుతుంది.అందువల్ల కొంతమంది కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించాలంటూ బల్దియా అకౌంటెంట్ అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అకౌంటెంట్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియా ఆదాయంలో నుండి ప్రతి నెల పారిశుద్ధ్య కార్మికుల వేతనాలకు రూ.ఏడు కోట్లు, మున్సిపల్ ట్రాక్టర్లకు డీజిల్ కు రూ.కోటి , అన్నపూర్ణ పథకం కింద ఐదు రూపాయలు భోజనానికి రూ. 20 లక్షలు, దోమల నియంత్రణకు అదేవిధంగా తాగునీరు శుద్ధీకరణ కు, శానిటేషన్ కోసం కొన్ని రసాయనాలు కలిపేందుకు సుమారుగా రూ.15 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా కరెంట్ బిల్ రూ.కోటి , సాధారణ మెయింటనెన్స్ కింద రూ.75 లక్షలు ఖర్చు అవుతున్నాయి. మొత్తం బల్దియా ఆదాయం నుంచి ప్రతి నెలా రూ. 10 కోట్లు ఖర్చులకు ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది. కొంతమంది కాంట్రాక్టర్లు తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం కమిషనర్ దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్లు వినతి పెట్టుకుంటే తప్పని పరిస్థితిలో కొంతమేరకు బిల్లులు చెల్లించాల్సిన అవసరమేర్పడుతుంది. ఈఏడాది ఆరు నెలల నుంచి ఇప్పటివరకు సుమారుగా రూ. 8 కోట్ల బిల్లులను కాంట్రాక్టర్లకు ఇచ్చినట్లు సమాచారం. ఇంకా సుమారు రూ.20 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అందువల్ల చాలామంది కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసి ఏళ్లు గడిచినా బిల్లులు పూర్తిగా చెల్లించడం లేదని బల్దియా అకౌంట్ అధికారుల పైన ఆగ్రహంతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని అకౌంటెంట్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియాకు ఆదాయం వచ్చిన కొలది కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండిగ్ బిల్లులను కొంతమేరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. పూర్తిగా చెల్లించడానికి బల్దియాలో నిధులు లేని కారణం తోనే బిల్లులు చెల్లించడం కొంత మేరకు జాప్యం అవుతుంది.ఒక వైపు కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించాలని ఒత్తిళ్ల మధ్యలో అధికారులు అయోమయ పరిస్థితిలో పడుతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారు

బల్దియా జేఏవో సరిత

బల్దియాకు వచ్చే ప్రతినెలా ఆదాయం నామ మాత్రంగా రావడంతో వచ్చిన ఆదాయంలో పా రిశుధ్య కార్మికులకు వేతనాలు, ఇతరత్రా ఖర్చులు చెల్లిస్తూనే మిగిలిన ఆదాయం నుంచి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి కొంతమేరకు బిల్లులు చెల్లిస్తున్నాం. అయినప్పటికీ కొంతమంది కాంట్రాక్టర్లు మొత్తం బిల్లులు చెల్లించాలని తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. బిల్లులు చెల్లించే వరకు కాంట్రాక్టర్లు సంయమనం పాటించాలి.

చెరువులోకి దూసుకెళ్లిన కారు..

ఒకరు మృతి.. ఇద్దరు సురక్షితం..





నవతెలంగాణ -నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేటలోని మాధన్నపేట పెద్ద చెరువులోకి వేగంగా కారు దూసుకెళ్లిన సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మృతుడి స్నేహితుల కథనం ప్రకారం గురువారం నర్సంపేట పట్టణ సమీపంలోని కమలాపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహ వేడుకలకు ముగ్గురు స్నేహితులు వాహనంలో వచ్చారు. ఫంక్షన్ హాల్ సమీపంలోని మధన్నపేట పెద్ద చెరువు కట్ట పైకి వాహనంలో చేరుకున్నారు. అక్కడ చెరువు ప్రదేశాన్ని వీక్షించి కట్టపై నుంచి కారులో చెరువు మత్తడి వైపున ఉన్న రోడ్డు వైపు వెళ్తుండగా కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈసంఘటనలో వాహనం నడుపుతున్న మిరియాల విష్ణు(27) అనే ఏఈవో ఉద్యోగి, తన స్నేహితుడు ప్రేమ్ చందర్ ఉన్నాడు. అదుపు తప్పిన వాహనాన్ని గమనించి అప్రమత్తమయ్యాడు. వాహనం నుంచి బయటికి డోర్ తీసి దూకాడు. వాహనం నడుపుతున్న విష్ణు నీటిలో మునిగాడు. అక్కడ కొంతమంది ప్రత్యక్షంగా ఉన్నవారు విష్ణు ఆచూకీ వెతికినా దొరకలేదు. పోలీసులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్నారు. క్రేన్ సహాయంతో వాహనాన్ని వెలికితీశారు. మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఈముగ్గురు మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట గ్రామానికి చెందినవారు. తమ స్నేహితుడి వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చారు. వివాహ వేడుకల్లో ఈవిషాదశ సంఘటన చోటు చేసుకోవడం పలువురిని కలచివేసింది.

క్రీడలతో యువత నైపుణ్యం వెలికితీత

మండల స్థాయి క్రీడలను పరిశీలించిన జిల్లా స్పోర్ట్స్ అధికారి

నవతెలంగాణ-నెక్కొండ



గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడలను నిర్వహించడంతో యువతలోని నైపుణ్యం వెలికి వస్తుందని జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సత్యవాణి అన్నారు. నెక్కొండ లోని విద్యోదయ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్- 2024 క్రీడలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పరిశీలకులు రవి కుమార్‌తో కలిసి పరిశీలించారు. సీఎం కప్ క్రీడల్లో గ్రామ, మండల స్థాయితో పోటీల్లో గెలుపొంది ఎంపికైన క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్ల నాగార్జునరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి



ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా ఆశా వర్కర్లకు కనీస వేతనంగా రూ.18వేలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లపై విచక్షణ రహితంగా జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం ఎసీరెడ్డినగర్‌లో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు భవాని ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రత్నమాల మాట్లాడుతూ గత నెల రోజులుగా ఆశ వర్కర్లు నిర్వహిస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలన్నారు. ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం వల్ల వారు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అందువల్లే వారు తమకు రావాల్సిన వేతనాల గురించి పోరాడుతున్నట్లు తెలిపారు. డిఎంహెచ్ఎస్ కార్యాలయం వద్ద శాంతియుతంగా వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన ఆశ వర్కర్లపై పోలీసులు వారితో వాగ్వివాదం చేయడం, తోపులాటకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చర్చించి ఆశా వర్కర్లకు కనీస వేతనంగా రూ. 18వేలు చెల్లించాలని రత్నమాల డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు తాటిపాముల ఉదయశ్రీ, ఈసంపల్లి మంజుల, ఎండీ.జరీనా, కొంపల్లి అనిత, షమిన, రజియా, ఈశ్వర్, రాజేశ్వరి, సక్కుబాయి, హేమలత, రాజక్క, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్యామ్‌సుందర్ నియామకం

నవతెలంగాణ-సంగెం.

తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అల్లెపు శ్యామ్ సుందర్‌ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో చురుకుగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్నందుకు ఈ పదవీలో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో పదవీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్, తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలి

నవతెలంగాణ-సంగెం



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండలోని ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండీ షఫీ, దొనికెల శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో 900 మంది ఉద్యోగులు తమ సమ్మెలో భాగంగా రెండవ రోజు సమ్మెను బుధవారం కొనసాగించారు. ఈసందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్‌కు ప్రభుత్వానికి సమయం అవసరం అనుకుంటే తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19325 మంది ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఏవిధంగానైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందో ఆ విధమైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేశారు. రేపటినుండి హన్మకొండ, వరంగల్ జిల్లాల 23 కేజీబీవీలలో బోధన నిలిపివేయనున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో 15 నుండి 18 సంవత్సరాలుగా పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రమ అనుకోకుండా కృషి చేస్తున్నారన్నారు. ఈ శ్రమను ప్రభుత్వం తక్షణమే కన్సిడర్ చేసి బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమ్మెలో యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సృజన్ ప్రసాద్, మాజీ డీఈవో చంద్రమోహన్, ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రమేష్, తదితరులు సమ్మెలో పాల్గొని సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలను గుర్తు చేస్తూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపు 900 మంది పాల్గొన్నారు.

తెలంగాణ గణిత ఫోరం

జిల్లా ఉపాధ్యక్షులుగా తిరుపతిగౌడ్ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బైరి తిరుపతిగౌడ్ బుధవారం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎన్నికలలో నాకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈబాధ్యతలను అప్పజెప్పిన వారిపై నమ్మకంతో పనిచేస్తానని తెలిపారు.

విద్యార్థులకు చదువుపై శ్రద్ధ ఉండాలి

మాజీ సర్పంచ్ శ్రీదేవి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సొంత ఖర్చులతో మాజీ సర్పంచ్ గోనే శ్రీదేవి విద్యార్థులకు బుధవారం షూస్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చదువు పై శ్రద్ధ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, ఎపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి విష్ణు, ఉపాధ్యాయులు రాజన్‌బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికే ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ముందుండాలన్నారు. ఈప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు క్రీడా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సీఎం కప్‌కు ఎంపికైన క్రీడాకారులకు భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ లింగారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సరోజన లచ్చు నాయక్, బండి సాయిలు, బొట్ల వెంకటేశ్వర్లు, పీడీ అనిల్ కుమార్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి కృష్ణచైతన్యరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట:

మండలంలోని నెం 1 కాలనీకి చెందిన పసునూరి యాకూబ్, బాబు, సామ్యూల్‌ల తల్లి పసునూరి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి వారి ఇంటికి చేరుకుని మృత దేహంపై పూలమాలవేసి, నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ.రఫీ, బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, నర్మెట్ట సాంబయ్య, సాధు నర్సింగరావు, ఆకులపెల్లి సుదర్శన్, జంగిలి రాజేష్, జంగిలి రమేష్, బొరపాక నవీన్, జంగిలి సతీష్, తీగల అశోక్, పైసా సాగర్, నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రామ్‌చందర్‌జీ మృతిచెందగా బుధవారం మొదటి సంవత్సరీక కార్యక్రమానికి ఖాది చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై బాధిత కుటుంబాన్ని పరమర్శించారు. ఈకార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో వారితోపాటు వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన సిలువేరు కుమారస్వామి, టింగిల్ కార్ హుస్సేన్‌జీ, కరిమిళ్ళ సంపత్‌రావు, భూషబోయిన సంపత్ యాదవ్, శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

చలివాగు రైతుల క్రాఫ్ హాలిడే

నవతెలంగాణ-శాయంపేట




మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు మరమ్మతు పనుల కోసం ఆయకట్టు రైతులందరూ కలిసి క్రాఫ్ హాలిడే ప్రకటిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. చలివాగు ప్రాజెక్టు ప్రాంగణంలో నీటిపారుదల శాఖ ఈఈ బి.ప్రసాద్, డిఈఈ కె.గిరిధర్, ఏఈ ఎం.వినోద్‌కుమార్, మండలంలోని పెద్దకోడపాక, జోగంపల్లి, కొప్పుల, పరకాల, రేగొండ,రూపురెడ్డిపల్లె, చిన్నకోడపాక, దామరంచపల్లి గ్రామాల ఆయకట్టు రైతులు, సంబంధిత కాంట్రాక్టర్ హాజరయ్యారు. చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రూ.9.70 కోట్ల నిధులు మంజూరు కాగా గత ఏడాది యాసంగి సీజన్‌లో క్రాఫ్ హాలిడే ప్రకటించడంతో లైనింగ్ పనులు జరిగాయి. వర్షాలు కురియడంతో పనులు నిలిచిపోయాయి. మిగిలిన కాలువ లైనింగ్, తూముల మరమ్మతు, గేట్ వాలు, మొరంబాటల పనులు చేయాల్సిఉంది. పనులు పూర్తయితే చివరి ఆయకట్టుకు సరిపడా సాగునీరందుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు రైతులందరూ క్రాప్ హాలిడే ప్రకటిస్తే పనులు పూర్తి చేయిస్తామని రైతులకు తెలుపగా, జోగంపల్లి రైతులు జాలు కాలువ కింద 100 ఎకరాల పంట సాగు అవుతుందని, జాలు కాలువ నీరు ఇవ్వాలని కోరారు. కాల్వ గుండా నీరు ఇస్తే తూము మరమ్మత్తు కాదని దీనికి రైతులు సహకరించాలని, అందరూ రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించాలని మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు సర్దిచెప్పడంతో క్రాఫ్ హాలిడే ప్రకటిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గతఏడాది మాదిరిగా పనులు నత్త నడకన చేపట్టకుండా, వేగవంతంగా పూర్తిచేయాలని, లేకుంటే క్రాఫ్ హాలిడే ప్రకటించిన వృథా అవుతుందని రైతులు తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మీడియా ప్రతినిధులపై దాడిచేసి విచక్షణారహితంగా వ్యవహరించిన నటుడు మంచు మోహన్‌బాబుపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో జర్నలిస్టులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడిచేసిన ఘటనను ఖండిస్తూ జర్నలిస్ట్ యూనియన్ల నేతలు, పలువురు జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు, హెల్మెట్లు ధరించి భారీ నిరసనకు దిగారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, బీఆర్.లెనిన్, మస్కపురి సుధాకర్, తోట సుధాకర్, వేణుమాధవ్, గడ్డం కేశవమూర్తి, గిడుగు కష్ణమోహన్, పొగాకుల అశోక్, కక్కెర్ల అనిల్ కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

రాయపర్తి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రాయాపర్తి పిహెచ్‌సిని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గర్భిణీలకు, చిన్నపిల్లలకు ఇచ్చే వాక్సినేషన్‌ను పరిశీలించారు. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. అలాగే నడికూడ, కంఠాత్మకూర్ సబ్ సెంటర్‌లను సందర్శించి సార్వత్రిక టీకాలకార్యక్రమంపరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్‌లు స్వాతి, దివ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఐనవోలు



లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం ఐనవోలు మండలంలోని లక్ష్మీపురం శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన ఎర్రం కనకయ్య (50) బొల్లికుంటలో జరిగిన వివాహ వేడుకకు హాజరై ద్విచక్ర వాహనంపై తన స్వస్థలానికి వెళ్తుండగా లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించి కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘంలో సభ్యత్వం తీసుకోవద్దు

నవతెలంగాణ-సుబేదారి

గెజిటెడ్ అధికారులు ఏర్పాటు చేసిన సంఘంలో సభ్యత్వం తీసుకోవద్దని ట్రెంగ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంఖ్యా బలం కోసమే కిందిస్థాయి ఉద్యోగులను వాడుకుంటున్నారన్నారు. ప్రతీ విషయంలో మమ్మల్ని అణిచివేస్తుండడంతో ఆవేదనతో ట్రెంగను ఏర్పాటు చేసుకున్నామన్నారు.

కార్మికుల కోసం దాస్యం పోరాటం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అధికారం ఉన్న లేకున్నా వినయ్‌భాస్కర్ కార్మికుల కోసం అహర్నిశలు పోరాటం చేస్తారని మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు.బుధవారం బాలసముద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా వినయ్ భాస్కర్ అనుక్షణం అసంఘటిత కార్మికుల కోసం అహర్నిశలు పోరాటం చేస్తారన్నారు.

జీవన ప్రమాణాల అభివృద్ధి దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంతర్జాతీయ పిల్లల జీవన ప్రమాణాల అభివృద్ధి దినోత్సవ వేడుకలు బుధవారం న్యూశాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి వికాస ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షులు పెళ్లి ఉపేందర్‌రెడ్డి హాజరై ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థులకు ఆరోగ్యం, వికాసం, స్వేచ్ఛ అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఎం గాదరి ఉప్పలయ్య, ఉపాధ్యాయులు ప్రతాప్, బచ్చు సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు కాజేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జే.పరమేశ్వర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అక్కంపేటకు చెందిన జలగం రాజశేఖర్‌కు ధర్మసాగర్ మండలం ఉనికిచర్లకు చెందిన పిట్టల శ్రీనివాస్‌తో మూడేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. పైరవీలతో వరంగల్ కేఎంసీ టైపిస్టుగా ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5లక్షలు ఖర్చు అవుతుందని రాజశేఖర్‌కు చెప్పాడు. ఆయన మాటలను నమ్మిన రాజశేఖర్ రెండు దఫాలుగా రూ.2.75 లక్షలు ఇచ్చారు. రోజులు గడుస్తున్నా ఉద్యోగం విషయం దాట వేస్తుండడంతో ఈనెల 10న శ్రీనివాస్‌ను ఉద్యోగ విషయమై రాజశేఖర్ నిలదీయగా నీ డబ్బు ఇవ్వను ఏమివ్వను ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరింపు లకు పాల్పడడ్డాని జలగం రాజశేఖర్ ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, దొనికెల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు రెండవ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సజన్ ప్రసాద్, మాజీ డిఇఓ చంద్రమోహన్, ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రమేష్‌లు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపు 900 మంది పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాసుదేవరెడ్డి**



నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ (ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ(ఎం) పార్టీ 4వ మండల మహాసభ జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షత వహించచారు.ఈ సమావే శంలో జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు గాదె ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూకేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభు త్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, మండలంలో సీపీఐ(ఎం)ను బలోపేతం చేయాలన్నారు.

జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇప్పటివరకు ఆ ఊసేలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చక్రపాణి, గుమ్మడిరాజుల రాములు, పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు రజిత, జూకంటి పద్మ, సతీష్, దేవర కొండ రమేష్, వేలు సుమన్, ఎండీ.అనిఫా, నాంపల్లి మౌనిక, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల మండల కమిటీ

సీపీఐ(ఎం) హసన్‌పర్తి మండల కార్యదర్శిగా గుమ్మడిరాజుల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా పుల్ల అశోక్, వేలు రజిత, జూకంటి పద్మ, గబ్బర్ సతీష్,దేవరకొండ రమేష్, వేలు సుమన్, ఎండి. అనిఫా, నాంపల్లి మౌనిక ఎన్నికయ్యారు.

క్రీడలతో మంచి భవిష్యత్తు : జెడ్పీ సీఈఓ విద్యాలత







నవతెలంగాణ-ఎల్కతుర్తి

చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉందని హనుమకొండ జెడ్పీసీఈవో విద్యాలత అన్నారు. బుధవారం ఎల్కతుర్తి కార్మెల్ హైస్కూల్లో జరుగుతున్న సీఎం కప్ క్రీడల మండల స్థాయి పోటీల రెండో రోజు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. క్రీడల్లో రాణించిన వారికి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో మన స్థాయి పోటీ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. పోటీల చైర్మన్, ఎంపీడీవో ఎస్.విజయకుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ చూపి న క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తున్నామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే పోటీలు మొత్తం 20 క్రీడాంశంలో పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు.ఎంఈఓ సిహెచ్.సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామస్థాయిలోని క్రీడాకారులను వెలుగులోకి తీసుకు వెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఖోఖో మహిళ విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన ఎల్కతుర్తి, దామర జట్లకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ పరిశీలకులు పీ.వెంకట్, కార్మెల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లేజిల్, పీడీలు, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, భోగి సుధాకర్, జి ప్రేమప్రసాద్, ధనలక్ష్మి,కిరణ్‌రావు, శ్రీకాంత్, తిరుపతి, దివ్య, ఉషారాణి పాల్గొన్నారు.

ఆత్మకూరు : క్రీడలతో విద్యార్థులు ఉల్లాసం శారీరక ధృఢత్వాన్ని పొందుతారని పరకాల ఏసీపీ సతీష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి సీఎం క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందిన జట్లకు పతకాలతో పాటు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల స్పోర్ట్స్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, మండల ఇంచార్జ్ రమేష్, ఫిజికల్ డైరెక్టర్ గ్రేస్ అమ్మ, రమేష్, రజిత, సోమయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీఎం కప్ పాటల పోటీలను మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆడాలని సీఎం కప్ గెలుచుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల యువకులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, ఇతర క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, ఎంఈఓ హనుమంతరావు, అబ్జర్వర్ దేవరకొండ ప్రభుదాస్, పిడి ప్రేమనందం, పీఈటీలు శివ, ప్రతిభరాణి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఎంపీడీవో ఫణీచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. ఫిజికల్ డైరెక్టర్లు గీత, కమలాకర్, రంజిత్, కుమార్, జ్యోతి, తరంగిణి, సత్యనారాయణ, మమత, సతీష్, స్రవంతి, ధన్పాల్‌లు విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. వాలీబాల్ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో శాయంపేట, పెద్దకోడపాక జట్లు నిలవగా, కబడ్డీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో శాయంపేట, గట్లకానిపర్తి, ఖోఖోలో మొదటి స్థానంలో శాయంపేట, ద్వితీయస్థానంలో గట్లకానిపర్తి జట్లు నిలిచాయి. విజేతలకు ఎంపీడీవో ఫణీచంద్ర మెమోంటోలను అందజేశారు. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌కు పంపిస్తామని తెలిపారు.

పేకాట రాయుళ్లపై పోలీసుల ఉక్కుపాదం : సీఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదని సీఐ పులి రమేష్ అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఐ రాజ్‌కుమార్ నేరస్తులపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు.ఇటీవలే గంజాయి విక్రయదారులను అరెస్టు చేసి, సమాజంలో చెడును కూకటి వేళ్లతో తీసివేయడంలో ఎస్ఐ కృషి అభినందనీయమన్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ తన బృందంతో కలిసి దామెరలో పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. సమ్మక్క గద్దల వద్ద రైడ్ చేసి చిట్టిపల్లి సాయికిరణ్, అంబాల రాజు, అంబాల నిఖిల్, కడారిహరీష్, కల్లూరి శ్రీనివాస్, మాటూరి కిషన్, కడారాఅనిల్‌ను అరెస్టు చేశామని, ఇల్లందుల పునీందర్, ఓర్సు శ్రీనాథ్ పరారీలో ఉన్నారన్నారు.ఈ దాడిలోరూ.18300లు నగదు, ఒక ఆటో, ఆరుఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, సీజ్ చేసామని తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ విఠల్ రావు, బుచ్చిలింగం, కానిస్టేబుల్ తిరుపతి, రంజిత్, సుమన్ లను అభినందించారు.

వ్యర్థాలతో అస్తవ్యస్తంగా బంధం చెరువుకట్ట

- దుర్గంధంతో వాకర్స్, విద్యార్థులు, స్థానికుల ఇబ్బందులు
- తగిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నగరం నడిబొడ్డున గల బంధం చెరువు 48, 49 రెండు డివిజన్లను కలుపుతూ డివిజన్ మధ్య హద్దుగా ఉంది. ఒకవైపు చెరువు కట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి లక్షల్లో నిధులు వెచ్చిస్తుండగా చెరువుకట్ట పొడవునా వేస్తున్న వ్యర్థాలతో అస్తవ్యస్తంగా తయారై దుర్గంధం వెదజల్లుతుంది. ఫంక్షన్‌హాల్‌లు, హోటళ్ల నుండి వ్యర్థాలను ట్రాక్టర్లు, ఆటోల్లో తీసుకువచ్చి బంధం చెరువుకట్టపైన గుట్టలుగా పోస్తుండడంతో డంపింగ్‌యార్డ్‌గా తయారైంది. ఇదే అదనుగా పందుల పెంపకందారులు పందులను మేపుతుండడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. ఈ చెత్తాచెదారం, వ్యర్థాలనుంచి వేలువడే దుర్వాసన, దోమలతో ప్రతిరోజు చెరుకట్టపై మార్నింగ్ వాక్ చేసే వాకర్స్, విద్యార్థులు, హనుమకొండకు, వరంగల్‌కి ,జూలైవాడకు ,దర్గాకి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి : పి.సాంబయ్య, స్థానికుడు



బంధం చెరువు కట్టపై వేస్తున్న వ్యర్థాలతో ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారింది. మున్సిపల్ అధికారులు చెత్తవేసిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై కార్పొరేటర్, ప్రజా ప్రతిని ధులు స్పందించాలి. మున్సిపల్ అధికారులు స్పందించి బంధం చెరువు పరిశుభ్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూరు

నూతనంగా పరకాల ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ బాబును మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏసిపిని కలిసిన వారిలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మైనార్టీ నాయకులు ఎండి ఖాజా తదితరులు ఉన్నారు.

శాయంపేట : పరకాల ఏసీపీగా చిర్ర సతీష్ బాబు ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని గట్లకానిపర్తి మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య బుధవారం మర్యాదపూర్వకంగా ఏసీపీని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు మంటెపూరి సదానందం తదితరులు ఉన్నారు.

అయ్యప్ప స్వామికి అభిషేకాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరీ స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామికి అయ్యప్ప భక్తులు పంచామత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, అయ్యప్ప స్వాములు గట్టు కిషన్, మార్త సుమన్, గోరంట్ల ప్రశాంత్, భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కాజీపేటలో ఆయన మాట్లాడుతూ న్యూశాయంపేట పద్మశాలీభవన్ కామ్రేడ్ రమేష్ ప్రాంగణంలో జరిగిన పార్టీ మండల 3వ మహాసభలో ఎన్నుకున్నట్లు చెప్పారు. ఎస్ఎఫ్ఐ ములుగు డివిజన్ అధ్యక్షునిగా విద్యార్థి ఉద్యమం నుండి ప్రారంభమైన తన ప్రస్థానం కెవీపీఎస్ ములుగు డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్‌జిల్లా సహాయ కార్యదర్శిగా, సీపీఐ(ఎం) మంగపేట మండలం కార్యదర్శిగా, ప్రస్తుతం కేవీపీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న తన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం కాజీపేట మండల పార్టీ కార్యదర్శిగా నియమించిందన్నారు.

తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీకి, ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, తొట్టెమల్లేశం, సంటి రవి, కలకోటి విమల, కటోజు మదనచారి, ఎం.చుక్కయ్యకు, జిల్లా పరిశీలకులుగా హాజరైన జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి, జిల్లాకార్యదర్శివర్గసభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

రాబోవు కాలంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మత ఉన్మాద రాజకీయాల పట్ల ప్రజలను చైతన్యపరిచి, కేంద, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజా ఉద్యమాలు నిర్వహించి కాజీపేట మండలంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేసి, సామాజిక, సాంస్కృతికోద్యమాల ద్వారా ప్రజా సమస్యలపై పోరాటాలకు సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ప్రణాళిక రూపొందించుకుంటుందని తెలిపారు. కాజీపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా మండల సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ(ఎం) కాజీపేట మండలకమిటీ ఆధ్వర్యంలో రాజీలేనిపోరాటాలు నిర్వహిస్తామని, అందుకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు బారికేడ్లు, కుర్చీలు పంపిణీ

నవతెలంగాణ-నయీంనగర్



సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యను గుర్తించి సీఎస్ఆర్ నిధులతో క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్, క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు బుధవారం 10 బారికేడ్లు అందజేయడంతో పాటు, పోలీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం 30 కుర్చీలను సంస్థ ప్రతినిధులు సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి కి, సంస్థ ప్రతినిధులు రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏరియా మేనేజర్ నరేష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సామాజిక దక్పథంతో ముందుకు వచ్చి బారికేడ్లు , కుర్చీలను అందజేసిన సంస్థకు, వారి బృందానికి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దష్ట్యా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు అవసరాల నిమిత్తం అందజేయడం జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సామాజిక కార్యక్రమలు కొనసాగుతాయని తెలిపారు.

కార్యకర్త భౌతికకాయానికి చాడ నివాళి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



సిపిఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మండలంలోని వంగర కు చెందిన మంచాల తిరుపతి అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావులతోపాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు చాలా ఏళ్లుగా కమ్యూనిస్టు నాయకునిగా పేద ప్రజల కోసం సేవ చేసి తిరుపతి మంచి పేరుసంపాదించారు ఆయన మృతి చెందడంతో చాలామంది ప్రజలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు అంత్యక్రియల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, తొట బిక్షపతి ఉట్కూరి రాములు కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, ఆదరి రమేష్,రావుల తిరుపతి, బోడ బాలరాజ్, మర్రి శ్రీనివాస్, మార్పు సంజీవరెడ్డి, తదితర పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాధారణతో మేలుజాతి ఆడ దూడలవృద్ధి

నవతెలంగాణ-శాయంపేట



పశువులు ఎదకు వచ్చినప్పుడు లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాధారణ చేయడం ద్వారా మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ రైతులు గోపాల మిత్ర సేవలను వినియోగించుకోవాలన్నారు. దూడలకు నట్టల నివారణ మందులను తాగించడం వల్ల మరణాల శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. పశువులకు గర్భాదారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ నూకల ప్రకాశ్ రెడ్డి, గోపాలమిత్రలు కళ్లెపు సుదర్శన్, మధుకర్, సుమన్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసంచేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు కాజేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జే.పరమేశ్వర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అక్కంపేటకు చెందిన జలగం రాజశేఖర్‌కు ధర్మసాగర్ మండలం ఉనికిచర్లకు చెందిన పిట్టల శ్రీనివాస్‌తో మూడేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అతను పైరవీలతో వరంగల్ కేఎంసీ టైపిస్టుగా ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5లక్షలు ఖర్చు అవుతుందని రాజశేఖర్‌కు చెప్పాడు. ఆయన మాటలను నమ్మిన రాజశేఖర్ రెండు దఫాలుగా రూ.2.75 లక్షలు ఇచ్చారు. రోజులు గడుస్తున్నా ఉద్యోగం విషయం దాట వేస్తుండడంతో ఈనెల 10న శ్రీనివాస్‌ను ఉద్యోగ విషయమై రాజశేఖర్ నిలదీయగా నీ డబ్బు ఇవ్వను ఏమివ్వను ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరింపు లకు పాల్పడడ్డాని జలగం రాజశేఖర్ ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

న్యూశాయంపేటలో కుక్కల స్వైరవిహారం

నవతెలంగాణ-సుబేదారి



కుక్కల బెడద నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఏఐటియూసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధికారులను కోరారు. 31వ డివిజన్ న్యూశాయంపేట ప్రాంతంలో కుక్కల, కోతులు దాడి చేసి కరవడం జరుగుతుందని వాటి బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు. ఈ నిర్లక్ష్యం వల్లనే బుధవారం ఉదయం న్యూశాయంపేట ఎస్సీ కాలనీలో బుర్ల అనిల్ అనే వ్యక్తితో పాటు మరో ముగ్గురిని కుక్కలు దాడి చేసి కరవడం జరిగింది. కావున వెంటనే అధికారులు స్పందించి కుక్కలు కోతుల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నామని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం డిసెంబర్ 12, 2024

హెలీప్యాడ్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 14న భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం రేగొండ మండలం రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద హెలీ ప్యాడ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ, పోలీసు అధికారులు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్ నిర్మాణ పనులను బుధవారం రాత్రి నుండే ప్రారంభించాలని సూచించారు. రేపు రాత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అందుకు స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలని అక్కడున్న అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆర్అండ్‌బీ డీఈ గౌస్‌పాషా, చిట్యాల సర్కిల్ సిఐ మల్లేష్, రేగొండ ఎస్సై సందీప్, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకు సేవలపై కళాజాతా ప్రదర్శన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల ప్రజానీకానికి, ఖాతాదారులకు, మహిళా సంఘాలకు ఏపీజీవీబీ బ్యాంకు అందిస్తున్న సేవలు రుణాలు ఇన్సూరెన్స్ తదితర అంశాలను బ్యాంకు మేనేజర్ రాజకుమార్ దుబే వివరించారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ నాబార్డ్ వారి సౌజన్యంతో పిఐఎల్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం, తక్కువ వడ్డీపై బంగారు ఆభరణాలపై రుణాలు, వ్యవసాయ పంట రుణాలు, అంశాలపై మేనేజర్ తో పాటు విఆర్ఎస్ కళా బందం కళాజాతా ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వి శాంతారామ్ వి శ్రీనివాస్ ఫీల్డ్ ఆఫీసర్ డ్వాక్రా మహిళలు పొదుపు సంఘాలు బ్యాంకు మిత్రలు పాల్గొన్నారు.



ఇండ్ల సర్వేలో ఏ ఒక్క ఇల్లు మిస్ కావొద్దు

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ భూపాలపల్లి

ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో ఏ ఒక్క ఇల్లు మిస్ కావొద్దని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, ఏసీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, కెజిబివి సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలు అమలు, సమగ్ర కుటుంబ సర్వే, తదితర అంశాలపై ప్రభుత్వ సలహాదారుడు వేంరెడ్డి నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, గహ నిర్మాణ శాఖ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజాపాలన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించారని జిల్లా కలెక్టర్లును, జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తులు చేసుకు న్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకు ప్రతి 500 ఇండ్లకు ఒక అధికారిని నియమించామని తెలిపారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఒక్క ఇంటిని వదల కుండా చేయాలని ఆదేశించారు. డ్యాండం గా తనిఖీలు చేయాలన్నారు. ఈ నెలాకరు వరకు ఇందిరమ్మ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.గ్రామాలు, మున్సిపల్, కార్పొరేషన్స్ లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసామని కమిటీలను భాగస్వాములను చేయాలని తెలిపారు. సర్వేకి ఒక రోజు ముందు వెళ్లే ఆ గ్రామంలో ఎక్కడ సర్వేకి వెళ్తున్నారో టామ్ టామ్ ద్వారా విస్తతంగా ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల మందికి మొదటి దశలో ఇండ్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది నిరంతర కార్యక్రమమని, రాబోవు నాలుగు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఇక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజాపాలనలో రూ.80లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందిరమ్మ యాప్ డేటా మున్ముందు ఉపయోగపడేలా అధునాతన టెక్నాలజీతో యాప్ ని రూపొందించడం జరిగిందని తెలిపారు. సర్వే వివరాలు ఆన్లైన్ ప్రక్రియ శుక్రవారం వరకు పూర్తి చేయాలని తెలిపారు.ఈ నెల 14వ తేదీన నూతన డైట్ ప్లాన్ ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులనుఆహ్వానించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం పెంచిందని ఆ మెనూ ఈ నెల 14వ తేదీన అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిల్లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నూతన మెనూ వివరాలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, డీఈఓ రాజేందర్ పాల్గొన్నారు.



చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బీరసాగర్ వద్ద నిర్మాణం చేపడుతున్న చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా మందరం చెరువు, ఎర్రచెరువు నుండి వెళ్లే మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ పనులను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ బుధవారం మహ దేవపూర్, బొమ్మా పూర్, ఎల్కేశ్వరం గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి, త్వరగా సర్వే, కెనాల్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తహసీల్దార్ కష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణేష్ జాదవ్, సర్వేయర్ రాజరమేష్ గిర్దావార్ జగన్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి, ఇరిగేషన్ శాఖ నుండి డిఈలు, ఏఈ మెగా కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



సింగరేణిలో రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి 55వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా భూపాలపల్లి ఏరియా కేటికే-6 ఇంక్లైన్ గనిని పక్షోత్సవాల కమిటీ బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వం రెడ్డి, కమిటీ కన్వీనర్ బి. సైదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అందరూ కూడా రక్షణతో కూడిన ఉత్ప త్తికి సహకరించాలని కోరారు. ఉద్యోగులంతా స్వీయ రక్షణ పాటిస్తూ, కంపెనీ అభివద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేటీకే-1 గ్రూప్ ఏజెంట్ జె. వెంకటరమణ, ఏరియా రక్షణ అధికారి జి.యల్. ప్రసాద్, గని మేనేజర్ రామ్ బరోస్ మెహతో, గని రక్షణ అధికారి నాగరాజు, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ నాయకులు బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు డివైఎఫ్ఐ మద్దతు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల కేంద్రీకరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మూడవరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఉద్యోగులను రెగ్యులర్ చేసి కనీస వేతనం అమలు చేయాలని అన్నారు ప్రతి ఉద్యోగికి 20లక్షల జీవిత బీమా 10 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని సర్వ శిక్ష ఉద్యోగులందరికీ రి-ఎంగేజ్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. పిటిఐలకు 12 నెలల వేతనం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా నవీన్ జిల్లా యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ కవిత జిల్లా ఉపాధ్యక్షురాలు బందు సుజాత జిల్లా సభ్యురాలు ఎర్ర సుజాతలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



రూ.2.50లక్షల ఎల్‌ఓసీ మంజూరు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన గోల్కొండ ఎల్లమ్మ కిడ్నీ వ్యాధితో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2.50లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సహాయకులు అందజేశారు.

నూతన పరిజ్ఞానంతో ఉత్తములుగా తీర్చిదిద్దాలి

విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు...

స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తా

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కేటాయించే నిధులతో సరిపోదని, స్వచ్ఛంద సంస్థల ద్వారా పలు కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు మందిరంలో క్వాల్ కం కంపెనీ, ట్రాన్సారం పాఠశాలల యాజమాన్యం సంయుక్తంగా 9, 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన పాఠశాల బోధనలను బోధించడానికి ఇంగ్లీష్, గణితం, సైన్స్ పాఠాలను బోధించే అధ్యాపకులకు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించే సందర్భంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ప్రిన్సిపాల్ ఎన్‌క్లైనర్, క్వాల్‌కామ్ సుధీర్ కుమార్ సుంకర, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రద్ధా ఝా, హెడ్-ప్రోగ్రామ్, క్వాలిటీ ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్ట్ నేహారాణాలతో కలిసి పుస్తక ఆవిష్కరణ చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేస్తే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కేటాయించే నిధులు సరిపోతున్నప్పటికీ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులకు స్వచ్ఛంద సంస్థల వారు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం ఆశించదగ్గ విషయమై అన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, విద్యతో పాటు ప్రతి విద్యార్థికి ప్రతిభకు సంబంధించిన సూచనలు చేసి జీవితంలో వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలాఉపాధ్యాయులకు చేయాలని అన్నారు. గతంలో పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన లేకపోవడంతో విద్యార్థులు విద్యలో రాణించలేక పోయారని, నేడు నూతన పరిజ్ఞానంతో విద్య బోధించడానికి స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులను ములుగు మండలంలోని బండారు పల్లి, మదనపల్లి, వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామాల్లోని పాఠశాలలో గణితం, ఇంగ్లీష్, సైన్స్ పాఠ్య పుస్తకాలపై ఢిల్లీ అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించనున్నరనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, డిఈఓ పాణిని, మేనేజర్ లీడర్‌షిప్, కమ్యూనిటీ ప్రోగ్రామ్ హితేష్ దశభయ, టెక్నికల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మిహిర్ పాండా, 20 పాఠశాలలు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఓటమి చెందిన క్రీడాకారులు కంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని మంత్రీ సీతక్క అన్నారు. ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారుల తో కలసి కబ్బడి ఆడి అందరిని ఉత్సాహపరిచారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి సంక్రాంతికి ముందు ఇలాంటి క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి తుల రవి, ఎంపిడిఓ రామక్రిష్ణ, సంబంధిత అధికారులు విద్యార్థి విద్యార్థులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన చేసే సందర్భంలో వాస్తవిక దృక్పథాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించాలని మంత్రి సీతక్క సూచించారు. జాకారంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ములుగు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ ప్రదర్శన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాల నుండి శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకోవాలన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ములుగు జిల్లాలో కూడా అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా ఉన్నారని, అటువంటి మాణిక్యాలను వెలికి తీసేలాఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్సు, గణితములను ఇష్టపడి చదివినవారు తమ సజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలుగుతారన్నారు. సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితము ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన జిల్లా వైజ్ఞానిక సదస్సు లో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు మండలం లోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 38 మంది లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్., జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి బుదవారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, తహసిల్దార్ విజయ భాస్కర్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత అంగన్వాడీ భవనాల నిర్మాణం

వెంకటాపూర్ మండలంలోని నారాయణ పూర్ గ్రామం లో పాఠశాల ప్రాంగణం లో ఉన్న అంగన్వాడీ కేంద్రం నూతన భవనానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్యను మరింత పటిష్ఠం చేయాలని ఉద్దేశ్యంతో అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలను నిర్మించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ రోజు నారాయణపూర్ గ్రామం లో ఈ నూతన భవనానికి శంకు స్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు మాట్లాడుతూ నిర్ణీత సమయంలో ఈ భవనం పూర్తి చేయడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లు జిల్లాలో ఎస్ఏఎం, ఎంఏఎస్ పిల్లలు లేకుండా అందరూ సాధారణ స్థాయికి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష మాట్లాడుతూ జిల్లాలో నూతన అంగన్వాడీ కేంద్రాలను మంజూరీ చేసి వాటికి శంఖుస్థాపన చేసిన మంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాశన, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ఏటూరునాగారం, వెంకటాపురం సీడీపీఓలు ఈపి ప్రేమలత, ధనలక్ష్మి లు, స్థానిక ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అర్ధనారీశ్వర స్వరూపాలు ట్రాన్స్ జెండర్లు

రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణ సమాజంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వైద్య రంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా మంజూరైన (6) ఈఎంఆర్ఐ 108 సర్వీస్ అంబులెన్స్‌లను సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ వుమెన్ క్లినిక్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు అర్ధనారీశ్వర స్వరూపాలని, సమాజంలో ఎన్నో విధాలుగా అవమానాలు, ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్లినిక్‌ల ద్వారా ఆరోగ్య ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్, లింగ ఆధారిత సేవలు, సాధారణ ఆరోగ్య సేవలు, సంక్రమించే వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నందున ట్రాన్స్ జెండర్లు ఈ సేవలను వినియో గించుకోవాలన్నారు. జిల్లాలోని 30 మంది ట్రాన్స్ జెండర్లకు 9మందికి ట్రాన్స్ జెండర్ ఐడి కార్డు, సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని, ట్రాన్సె జెండర్ లకు ప్రభుత్వ ఆర్థిక పునరావాస పథకం కింద నాన్ బ్యాంక్ లింకేజీ కింద 100 శాతం సబ్సిడీ కింద రూ.50వేలు ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌ఓ గోపాలరావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ , జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ఐటీడీఏ జిల్లా ఉప వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కె. క్రాంతి కుమార్, ఐటీడీఏ స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, ట్రాన్స్ జెండర్ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి

ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెను మొదటి రోజు రాష్ట్ర అధికారులతో జరిగిన చర్చలు విఫలం అవ్వడంతో రెండో రోజు సమ్మె ఉధతమైంది. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్, కోశాధికారి పోరిక శంకర్ నాయక్ పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కలిసి రాష్ట్రమంతా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె గూర్చి తెలిపి వెంటనే ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని కోరారు. సమ్మె శిబిరాన్ని జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని సందర్శించి వివరాలు చెప్పండని, మీ సమస్యలకు త్వరగా పరిష్కారం లభించాలని కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటియుసి జిల్లా కార్యవర్గం బండి నర్సయ్య, జంపాల రవీందర్, రాజేందర్ పాల్గొని తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బి.విష్ణు, సహాయ కార్యదర్శిలు వసంతలక్ష్మి, భరత్ నాయక్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, ప్రవీణ్, చిరంజీవి పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు.బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం, వంటగది, స్టోర్‌రూమ్, డార్మెటరీ రూములు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. డైనింగ్‌హాల్‌లో నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఓ ప్లాంటును వెంటనే మరమ్మత్తులు చేపించి వినియోగంలోకి తేవాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. విద్యార్థుల స్నానాలకు వేడినీటి కోసం సోలార్ వాటర్ హీటర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డైనింగ్ హాలు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధన ద్వారా జరుగుతున్న హిందీ పాఠాన్ని పరిశీలించారు. అర్థం అవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్లు పరిశీలించి, విద్యార్థులు కంప్యూటర్‌లో ఏమేమి నేర్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. రెండ్రోజుల క్రితమే కంప్యూటర్ ఉపాధ్యాయులు విధుల్లో చేరారని చెప్పగా మంచి పరిజ్ఞానం సాధించాలని కంప్యూటర్ విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఫిజిక్స్ పాఠాన్ని విద్యార్థులతో చదివించి అభినందించారు. గ్రంథాలయానికి తాళం వేసి ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ఓపెన్ చేయాలని, ప్రతి రోజు విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వెళ్లాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిశుభ్రత పాటించాలనీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వార్డెన్‌ను ఆదేశించారు. ఎంతమంది విద్యార్థులు, సిబ్బంది ఉన్నారని హెచ్‌ఎం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 190 మంది విద్యార్థులు, 13మంది సిబ్బంది ఉన్నారని హెచ్‌ఎం తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు రాజరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.





ప్రజా సమస్యల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దావూద్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రజా సమస్యల సాధన కోసం రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ దావూద్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బండారి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన దావూద్ మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీల్లో జరిగిన జిల్లా రెండవ మహాసభలను జయప్రదానికి ఆర్థికంగా సహకరించిన ఉద్యోగులకు, రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిటమట రమేష్. మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, బోట కృష్ణ, జాగటి రవితేజ, బాలాజీ, రమేష్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం అంగరంగ వైభవంగా కనుల పండుగగా శ్రీ పద్మావతి,అలివేలు మంగ సహిత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. రామాలయ ఆవరణలో ఇటీవల నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మించారు. గీతా జయంతి సందర్భంగా కళ్యాణ మండపంలో ఎల్లాప్రగడ నాగేశ్వరరావుశర్మ ఎల్లాప్రగడ మణికంఠ శర్మలు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని జరిపించారు. కళ్యాణాన్ని వీక్షించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణ అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

హైదరాబాదులో జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో అత్యంత ఉన్నతమైన వృత్తి జర్నలిజమని అన్నారు. వృత్తిలో భాగంగా పాత్రికేయులు న్యూస్ కవరేజ్ కోసం వెళ్లే హక్కు ఉందని ఆయన తెలిపారు. న్యూస్ కరేజ్‌కి వెళ్లిన వారిపై దాడి చేయడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులకు అండగా సీపీఐ(ఎం)ఉంటుందని తెలిపారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు కదారి నాగరాజు, గుండు రామస్వామి, గొంది రాజేష్ ,తీగల ఆగి రెడ్డి ,గోపిశెట్టి ఐలయ్య ,సామ చంద్రారెడ్డి , ఎస్డి అంజద్ ,కోటే కష్ణారావు, ముమ్మడి ఉపేంద్ర చారి, సదానందం, సప్పిడి ఆది రెడ్డి, క్యాతం సూర్యనారాయణ , గుండు లెనిన్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, మడకం రాజు, వంక నాగేష్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామంలో గూడులేని నిరుపేదలున్నారని అనఅర్హులకు కాకుండా అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయాలని మండలంలోని రాఘవాపూర్ గ్రామస్తులు బుధవారం తహశీల్దార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 2019లో గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో 40డబుల్ బెడ్ రూం నిర్మించి, అదే ఏటా డిసెంబర్ నెలలో 33మందికి పంపిణీ చేశారన్నారు. నిజమైన అర్హులను గుర్తించకుండా ఇష్టారీతిన ఎంపిక చేసి పంపిణీ చేశారని ఆరోపించారు. మిగిలిన ఏడుఇళ్లను గ్రామస్తుల ప్రమేయం లేకుండా, గ్రామసభ నిర్వహించకుండానే నాలుగు ఇండ్లను అనర్హులకు కేటాయించారని అన్నారు. అక్రమ కేటాయింపులను రద్దుచేసి, నిజమైన అర్హులను గుర్తించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రవి, పింగిలేటి రీగన్ రెడ్డి, పనికర శ్రీశైలం, కనక శేఖర్ పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపామని ఎస్ఐ దూలం పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి గ్రామానికి చెందిన కమ్మగాని శోభన్‌బాబు మంగళవారం రాత్రి ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాలకుర్తిలో సైబర్ నేరగాళ్ల మోసాలు

- ఖాతా నుండి రూ.1.15 లక్షల స్వాహా

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలో సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. సైబర్ నేరగాళ్లు సామాజిక మాధ్యమాల ద్వారా పంపే లింకులను ప్రజలు వాడడంతో లక్షల్లో బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు స్వాహా అయినా సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. బాధితులు సైబర్ నేరగాళ్ల మోసాల ఉచ్చులో పడి లక్షల్లో నష్టపోతున్నారు. మంగళవారం రాత్రి సైబర్ నేరగాళ్ల మోసాలకు మరో వ్యక్తి మోసపోయిన సంఘటన పాలకుర్తిలో చోటుచేసుకుంది. మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన లాకావత్ ప్రతాప్ పాలకుర్తిలో గల పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. తనకు ఉండబడిన మూడు ఖాతాల్లో లక్ష 15000 ఉండగా సైబర్ నేరగాళ్ల మోసంతో లక్ష 15000 డ్రా అయ్యాయని ఆవేదన చెందాడు. దీంతో ప్రతాప్ 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇచ్చి తన ఖాతాలను సీజ్ చేయించుకున్నాడు. సైబర్ నేరగాళ్ల మోసాల పై పోలీసులను ఆశ్రయించాడు. ఈ నెల 10న మంగళవారం 2 లక్షల 50 వేలు డ్రా చేసుకున్నానని, లక్ష 15000 బ్యాంకు ఖాతాలో ఉన్నాయని తెలిపాడు. రెండు లక్షల 50 వేలు బ్యాంకు ఖాతాలో ఉంటే పూర్తిగా నష్టపోయేవాడినని అన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాలు పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుచున్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే అనవసరమైన లింకులను వాడకూడదని పోలీసులు సూచిస్తున్నారు.

చిల్పూర్ డైరెక్టర్ గోలి రాజశేఖర్‌కు సన్మానం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీబుగులు వెంకటేశ్వర దేవస్థాన పాలక మండలి ధర్మకర్తగా గోలి రాజశేఖర్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈమేరకు బుధవారం స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ ఫోటోగ్రాఫర్ మొగుదుంపురం కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో రాజశేఖర్ ను ఘనంగా సత్కరించారు. సౌమ్యుడిగా రాజశేఖర్‌కు ప్రత్యేక గుర్తింపు దక్కడంపట్ల హర్షంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య, అభ్యుదయ సంఘం రాష్ట్ర నాయకులు పోశాల క్రిష్ణ, గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు దశరథ, తదితరులు పాల్గొన్నారు.

రడపాక ఆరోగ్యంకు బాబాసాహెబ్ అవార్డు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతగా స్టేషన్‌ఘనపూర్ ఎస్సీబస్తీకి చెందిన రడపాక ఆరోగ్యంకు శ్రమశక్తి అవార్డును దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్.సుమనాక్షర్, దక్షిణ రాష్ట్రాల ఇంచార్జీ జితేందర్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన 40వ జాతీయ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా అరుదైన అవకాశం దక్కిందని సంతోషం వ్యక్తపరిచారు. సముచిత గౌరవం కల్పించిన జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మరింత బాధ్యతతో దళిత బహుజనుల పక్షాన పోరాటంచేస్తానని చెప్పారు. మాజీ ఎంపిటిసి సింగపురం దయాకర్ తదితరులు ఆరోగ్యంను అభినందించారు.

రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రజక వృత్తిదారుల సంఘం మండల నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మదార్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత రజకులకు ఇవ్వాలని కోరారు. 50ఏండ్లు నిండిన ప్రతీ రజకునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్తు ఎల్టీ లైన్లను మార్చాలని అన్నారు. పేద రజకునికి వ్యక్తిగత రుణం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా అక్కనపల్లి ఆంజనేయులు, అధ్యక్షులుగా పొన్న రమేష్, ప్రధాన కార్యదర్శిగా పోరాస పద్మాకర్, ఉపాధ్యక్షులుగా శనగరపు క్రిష్ణమూర్తి, లొంక రమేష్, కోశాధికారిగా పొన్న సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా అక్కనపల్లి సత్తయ్య, భూశెట్టి సురేష్, మచ్చ భిక్షపతి, కమిటీ సభ్యులుగా చిట్యాల కుమార్, నాగరాజు, యాదగిరి, ఉప్పలయ్య, చందు, రాజు, సత్తయ్య, సలహాదారులుగా ఉల్లెంగుల కుమారస్వామి, నాగరాజు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొన్న భిక్షపతి, శ్రీనివాస్, రవిజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలి

- వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య పోలీస్ సిబ్బందికి సూచించారు. బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ న సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ గట్ల మహేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరిన పోలీస్ సిబ్బంది పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు జవాబుదారీగా పనిచేయాలన్నారు. సైబర్‌నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, నేరాల నివారణకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్ఐలు దూలం పవన్ కుమార్, యాకూబ్ హుస్సేన్, యు.సృజన్ కుమార్, చింత రాజు, ట్రైనింగ్ ఎస్ఐలు శ్రావణ్ కుమార్, బి.స్వాతితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పరీక్ష నిర్వహించాలి : కలెక్టర్

- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే కేంద్రాల గేట్లు మూత
- గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాల్లో 5471 మంది అభ్యర్థులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ గ్రూప్-2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-2 పోస్టులకుగాను నాలుగు పేపర్ల వారిగా ఈనెల15న ఉదయం 10గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష, అలాగే 16న ఉదయం 10గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5471 మంది అభ్యర్థులు 16 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు.

16 మంది చీఫ్‌సూపరింటెండెంట్‌లు, 16 డిపార్ట్‌మెంటల్ అధికారులు, 16అబ్జర్వర్‌లు, 5 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 43 బయోమెట్రిక్ అధికారులు, 52 ఐడెంటి ఫికేషన్ అధికారులు, నాలుగు రూట్లలో నలుగురు లోకల్,జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్‌సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్‌లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల మధ్య తప్పనిసరిగా ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్‌లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఏమైనాసందేహాలుఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9052308621 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసీపీ పార్థసారథి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, డీఏఓ రామారావు నాయక్, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రజా సమస్యలను పట్టించుకోని చైర్‌పర్సన్

- సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

పట్టణంలోనే ప్రజా సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకల జమున పట్టణ ప్రజలసమస్యలను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. జనగామ పట్టణంలో ఎక్కడ చూసినా కోతులు, కుక్కలు, పందులు, దోమల బెడద అధికమైందన్నారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డుల్లో బెల్ట్‌షాపులు, అక్రమసిట్టింగులు అధికమయ్యాయన్నారు. పట్టణంలోని ఏ వార్డులో చూసినా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. దీంతోవాడలన్నీ కంపు కొడుతున్నాయి అన్నారు. అలాగే ప్రజలు డెంగ్యూ, విషజ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అనుమతులు లేని వాటర్ ప్లాంట్లను వెంటనే మూసివేయాలన్నారు. అలాగే చీటకోడూర్ రిజర్వాయర్ దగ్గర ఫిల్టర్ బెడ్ ద్వారా నాణ్యత ప్రమాణాలతో కూడిన మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు. జనగామ జిల్లా ఆసుపత్రిలో సిటీస్కానింగ్ సెంటర్లుఏర్పాటు చేయాన్నారు. కావలసిన మందులను అందుబాటులో ఉంచాలని కోరారు.

జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 53/సర్వేనెంబర్‌లో ధర్మకంచ సంజయ్ నగర్‌లో పట్టాలు ఇవ్వాలన్నారు. పట్టణంలో అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేసి వర్షాకాలంలో వరద నివారణ చర్యలు చేపట్టాలి అరడిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో చెరువులు, కుంటలు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించి చెరువులను కాపాడాలని అన్నారు. పట్టణంలో సెంటర్ డివైడెడ్ పనులు అసంపూర్తిగా, నాణ్యత లేకుండా చేసిన పనుల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని అన్నారు. జనగామ పట్టణ మున్సిపల్ చైర్మన్ కోకల జమున లింగయ్య ఈ సమస్యలపై శ్రద్ధపెట్టి పనిచేయాలని లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని అన్నారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇంటి కోసం అప్లై చేసుకున్న అందరికీ ఇండ్లు ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పెద్ద ఎత్తున ప్రజలందరినీ ఐక్యం చేసి రాబోయే రోజులలో పోరాటాలకు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు ఎండి.అజారుద్దీన్, కళ్యాణం లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై మోహన్‌బాబు దాడిని నిరసిస్తూ ఆందోళన



నవతెలంగాణ-జనగామ

మీడియా కవరేజ్‌లో ఉన్న జర్నలిస్టులపై సినీనటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా బుధవారం జనగాం జిల్లా కేంద్రంలో జనగామ జర్నలిస్టులు నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సినీ నటుడు మంచు మోహన్‌బాబు టీవీ9 మీడియాపై చేసిన దాడిని ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ఆధ్వర్యం లో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపేందర్ కాసాని అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లా కార్డులు చేత పట్టుకొని ఆందోళన ధర్నా చేపట్టారు. మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలి అని నినాదించారు. మోహన్ బాబు విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ, అహంకారంతో, మతిభ్రమించి లోగోమైకుతో దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణిస్తూ నినదించారు. ఈ విషయంలో సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొని మోహన్‌బాబు పట్ల చర్యలు చేపట్టాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీభాష్యం శేషాద్రి, పార్నంది వెంకట స్వామి, ఎండబట్ల భాస్కర్, ఎస్.ఆనంద్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, జాల రమేష్, , కన్నారపు శివశంకర్, సురేష్, ఉల్లెంగుల మణి, యూసుఫ్, గోపగాని వినయ్ కుమార్, తౌటి గణేష్, జంపాల శ్రీనివాస్, కెమెడీ ఉపేందర్, తాడిచెట్టు సుధాకర్, మాచర్ల ఆశిష్, బాబా, జయపాల్ రెడ్డి, భాషపాక మనీ, సాగర్, రవీందర్, క్రాంతి, వి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారు వేధింపులు ఆపాలని మున్సిపాలిటీ ముందు ధర్నా



నవతెలంగాణ-జనగామ

రోడ్ల పక్కన ఉండే తోపుడు బండ్లు, కూరగాయ, పండ్ల దుకాణాల, చిరు వ్యాపారులపై పోలీసులు, మున్సిపల్ అధికారుల వేధింపులు మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు బూడిదగోపి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చిరువ్యాపారులు మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిద గోపి, సుంచు విజేందర్‌లు మాట్లాడుతూ రోడ్లపై తోపుడు బండ్లు, పండ్లు, కూరగాయలు, సోడా,బండ్లు ఇతర వస్తువులు అమ్ముకునే చిరు వ్యాపారులపై అభివృద్ధి పేరుతో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సమస్య పేరుతో పోలీసులు వారికి ప్రత్యామ్నాయం చూపకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టణానికి ప్రణాళిక ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారన్నారు. పట్టణంలో హాకర్స్‌జోన్స్ ఏర్పాటు చేయకుండా చిరు వ్యాపారులపై మున్సిపల్, పోలీస్ అధికారులు వేధింపులకు పాల్పడడం సరైంది కాదన్నారు. తోపుడు బండ్లు చిరు వ్యాపారులను గత వారం రోజుల నుండి వ్యాపారాలు సరిగా చేసుకో నివ్వకుండా రోడ్లమీద ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కి సరైన ప్రణాళిక లేక చిరు వ్యాపారులపై పోలీస్ మున్సిపల్ అధికారుల ప్రతాపం చూపించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ సహకారం లేకున్నా చేసుకోవడానికి పనులు దొరకక ప్రైవేటు వ్యక్తుల వద్ద ఫైనాన్స్ అప్పులు తెచ్చి పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, సోడా బండ్లు చెప్పులు కుట్టుకొని జనగామ పట్టణంలో రోడ్ల పైన వందలాదిమంది వారి కుటుంబాన్ని సాదుకుంటున్నారని తెలిపారు. ఈ వ్యాపారమే తప్ప వేరే పనులు దొరకక గత్యంతరం లేని పరిస్థితులలో వారి జీవనం కొనసాగిస్తూ వారి పిల్లల భవిష్యత్తు కోసంవారి చదువుల కోసం అనేక అగచాట్లు పడుతున్నారన్నారు. ఉపాధిని కూడా మున్సిపల్ అధికారులు, జనగామ పోలీసులు రోడ్లపై వ్యాపారాలు బండ్లు పెట్టవద్దని ఏమైనా వేరే పనులు చేసుకోండని పరుష పదజాలంతో వారి ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడుతున్నారన్నారు.

జనగామ పట్టణంలోని మెయిన్ రోడ్లమీద ఉన్న మద్యం షాపులు, బార్ షాపులు, షాపింగ్ మాల్స్ వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు వారికి కనబడడం లేదని వారు పోలీసులను ప్రశ్నించారు. పేదవారు బండి పెట్టుకొని వ్యాపారం చేసుకుంటే వాళ్లేదో నేరం చేసినట్టుగా ఇబ్బందులకు గురి చేసే విధంగా చేయడం సరైనది కాదన్నారు. చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున ఆర్థికంగా రుణాలు అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు, చిరు వ్యాపారులు మండే రమేష్ కుమార్, గాదపాక దానమ్మ, నీల పద్మ, దేవరాజు ప్రమీల, ధనాల వరలక్ష్మి, పల్లెర్ల సిద్ధిలక్ష్మి, కాగితాల సునీత, చంద్రగిరి శ్రీనివాస్,మార్తమ్మ సాలమ్మ, షరీఫ్ ఉద్దీన్, బాల లక్ష్మి, చల్ల శివకుమార్, ఏదు లక్ష్మి, పోతారం మమత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపికైన రిక్విత్

నవతెలంగాణ-లింగాలఘణపురం



సోమ, మంగళవా రాల్లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో 'ఫుడ్, ఆరోగ్యం, హైజెన్యు' అంశంలో మండలంలోని కుందారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చిరంజీవి, ఐలోని రిక్విత్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. బుధవారం ప్రతిభ చాటిన కుందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ సందర్భంగా హెచ్ఎం బిట్ల రవిశంకర్, గైడ్ టీచర్ బి.శ్రీనివాసచారిలు రిక్విత్ ను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు రజిత, రమాదేవి, కృష్ణవేణి, శ్రీనివాసాచారి, రాములు కూడా గైడ్ టీచర్‌కు విద్యార్థికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

కొమ్మూరిని కలిసిన జిల్లా యూత్‌కార్యదర్శి లింగరాజు

నవతెలంగాణ-నర్మెట్ట



యువజన కాంగ్రెస్ ఫలితాలు వెలువడిన తర్వాత జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మురుని ప్రతాప్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ జిల్లా యూత్ కార్యదర్శి పరిధుల లింగరాజు నర్మెట్ట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నరేష్ మర్యాద పూర్వకం కలిశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

రాజ్ కుమార్ శాస్త్రికి జ్యోతిష్య శిరోమణి అవార్డు


నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన నంచర్ల రాజ్ కుమార్ శాస్త్రికి జ్యోతిష్య శిరోమణి అవార్డు దక్కడం జరిగింది. బుధవారం తిరుపతిలో సివిఎల్ అక్షర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీటాప్ రంగాచార్యులు, టాప్ నారాయణ, డాక్టర్ గోపినాథ్‌ల సమక్షంలో డాక్టర్ నర్సింహా స్వామి వారిచేతుల మీదుగ బ్రహ్మశ్రీ నంచర్ల రాజ్ కుమారశాస్త్రికి జ్యోతిష్య శిరోమణి అవార్డు ప్రదానం చేశారు.

దేశభక్తిని పెంపొందించడానికి క్రీడలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



సీఎంకప్ గ్రామీణ క్రీడోత్సవాల్లో భాగంగా మండల స్థాయి పోటీలు బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో కె.శ్రీనాథ్‌రెడ్డి, ఎంఈవో వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడల్లో భాగస్వాములను చేయడం ద్వారా శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా దేశభక్తిని పెంపొందించడానికి క్రమశిక్షణను నేర్పించడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమాదేవి, ముస్తఫా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీపీఎస్‌సీపీ ఆధ్వర్యంలో రవీందర్‌రావుకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘణపురం



హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన టీపీఎస్‌సీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలో బుధవారం నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా రవీందర్‌రావును తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పాతు నరసింహారావు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఉనికిని చాటుకునేందుకే పాలాభిషేకాలు

నవతెలంగాణ-నర్మెట్ట



ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయి తిరస్కరణకు గురైన బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు విగ్రహాలకు పాలాభిషేకాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నరేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే దృఢసంకల్పంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతునివ్వకుండా దిగజారి విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజాభవన్ ముందు సోమ వారం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కొన్ని సంవత్సరాలుగా నర్మెట్ట తెలంగాణ తల్లి విగ్రహము చేతి విరిగిన కూడా పట్టించుకోని నాయకులు నేడు తెలంగాణ తల్లికి పాలాభిషేకాలు పుష్పాభిషేకాలు, చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.

ఈ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సమయాన సామాన్య ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టి, కుంభకోణాలు, భూ కబ్జాలు తమ స్వంత లాభం కోసం పని చేసిన నాయకులు నేడు మా ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ఎక్కడిదని, ఖబర్దార్ మరోసారి మా ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని ఆయన బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.

19 కిలోలు గంజాయి పట్టివేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని తమ్మడపల్లి స్టేజ్ వద్ద సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రంకు గజపతి జిల్లా సంబల్పూర్ గ్రామానికి చెందిన నాబా కిషోర్‌పాయక్ అనే వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 9 ప్యాకెట్లలో రూ.4.75 లక్షల విలువైన 19 కేజీల ఎండుగంజాయి లభించింది. గంజాయిని సీజ్‌చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.కె అమిద్ తెలిపారు. ఈ వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం నుంచి ముంబైకి గంజాయి సరఫరా చేస్తూ మార్గమధ్యంలో జనగామలో రైలులో పోలీసులను చూసిభయపడి కిందకు దిగి గుర్తుతెలియని ఆటో ఎక్కి తమ్మడి పల్లి గ్రామంలో దిగగా సమాచారం అందుకొని అరెస్టు చేసామన్నారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్‌గౌడ్ క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా బుధవారం క్రీడాకారులకు హరీష్ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
5
గురువారం డిసెంబర్ 12, 2024 www.navatelangana.com



పోరాటాలతోనే సమస్యల పరిష్కారం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
నవతెలంగాణ-మహబూబాబాద్

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల మహబూబాబాద్ జిల్లా ఆరవ రోజున దీక్షా శిబిరంలో సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మద్దతు పలికి మాట్లాడారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు పేస్కేల్ లేదా ఎంటీఎస్ అయిన అమలు చేయాలన్నారు. పేస్కేల్ అమలు చేసేంతవరకు పోరాటాలు ఆపవద్దని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జాక్ అధ్యక్షులు మహంకాళి వీరన్న నాయకులు వి.ప్రభాకర్, కొత్త శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం)
నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి తెలిపారు. బుధవారం ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి మహబూబాబాద్ పట్టణంలో వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్డులో ఈదుగా భవానీనగర్ తండా, హస్తినాపురం, గోపాలపురం ఏరియాలలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ ఈవార్డులో ప్రజలు సీపీఐ(ఎం)ను ఆదరిస్తూ స్పందిస్తూ అనేక సమస్యలను సీపీఐ(ఎం) బృందం దష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని విమర్శించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. 11వ వార్డులో పేదలు నివసిస్తున్న కాలనీలలో సైడ్ డ్రెయిన్, గోపాలపురంలో మిషన్ భగీరథ నీరు తక్కువగా వస్తున్నాయని మా దృష్టికి తీసుకురావడం జరిగింది. రోడ్లు, వీధి దీపాలు, మురికి కాలువలు తీయకపోవడం వలన అనేక విషవ్యాధులు వచ్చి మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అర్హులైన వారికి కొత్త పెన్షన్లు రాకపోవడం వలన ఆవేదన పడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు పెన్షన్లను రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ తుంగలో తొక్కి నిర్లక్ష్యంగా ఈప్రభుత్వం వ్యవహరిస్తుందని వీటిని పరిష్కరించకపోతే సీపీఐ(ఎం) ఊరుకోదని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శాఖా కార్యదర్శులు పంజాల ఉపేంద్ర, .జంగం కళావతి, .కుడాకంటి అనిత, ఎస్‌కే.ముస్తఫా, బోనగిరి దేవేందర్, తేలూరి వీరభద్రం, . జనగాం సైదులు, నాగవెల్లి రవీందర్, బొజ్జ మంగమ్మ పి.రజిత, స్వప్న, జి.పద్మ, వాసం సీతమ్మ, అలీమా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీల అమలకు పోరాటాలు: సీపీఐ(ఎం)
ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే



నవతెలంగాణ-గార్ల:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేసేంత వరకు ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు అన్నారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామం, గార్ల 2వ శాఖ అంబేద్కర్ నగర్ లో సీపీఐ(ఎం) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సర్వే లో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు లేని పేదలు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ కాని వారు అనేక సమస్యలను సర్వే బృందం దృష్టి కి వచ్చినట్లు తెలిపారు. సర్వేలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఇంటింటి సర్వే చేసి అధికారుల దృష్టికి తీసుక వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అయా శాఖల కార్యదర్శులు అలువాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, సహాయ కార్యదర్శి బానోతు నరేష్, శాఖ సభ్యులు కేశోతు బాల, వంగూరి వీరభద్రం, గుగులోతు సీతారాం, వంగూరి పద్మ, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, ఎస్‌కే. బాజీ, కార్యకర్తలు ఎం.కొండయ్య, సురేష్, ఉపేందర్, సీహెచ్.వెంకటరమణ, డి.ఎల్లయ్య, బి.గిరి,కె.సుజాత, పద్మ కమల, వి.సాయి తదితరులు ఉన్నారు.

సమస్యలపై సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే
నవతెలంగాణ-బయ్యారం:



ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ నాయకులు బుధవారం సర్వే నిర్వహించారు. రాష్ట్రం పార్టీ పిలుపు మేరక మండల కేంద్రంలోని ఒకటో వార్డు నుండి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం, పింఛన్ సౌకర్యం, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం, విద్యుత్తు దీపాలు లేక పోవడం సమస్యలు వారు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. భూమి కలిగి ఉన్నటువంటి రైతులకు నేటికీ పట్టా పాస్ బుక్ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి సమస్యలను కూడా సర్వే బృందం గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండా రాజన్న, నంబూరు మధు, వల్లాల వెంకన్న ఎస్‌కే.యకూబ్, పురుషోత్తం, మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని అమలు చేయాలి: సీపీఐ(ఎం)
బురహాన్‌పురంలో ఇంటింటి సర్వే
నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) సర్వే బుధవారం నిర్వహించారు. ఈ సర్వేలో పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రజల సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను నేరుగా కలుస్తూ_వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని వారిని కలిసిన విధంగా వారు చెప్పినటువంటి వివరాలు ప్రభుత్వానికి తెలియజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. .ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, రైతు సంఘం నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, గ్రామ ప్రజలు లింగయ్య, ముత్తయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ ఎస్ఈగా నరసింహారావు బాధ్యతల స్వీకరణ
నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఎస్.నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు కోదాడ ఎస్ఈగా పనిచేస్తున్న నరసింహారావు బదిలీపై మహబూబాబాద్‌కి వచ్చారు. బుధవారం మహబూబాబాద్ లోని సర్కిల్ కార్యాలయంలో ఆయన బా ధ్యతలు స్వీకరించారు. ఆస్థానంలో పనిచేస్తున్న వెంకటేశ్వర్‌రావు బదిలీపై వరంగల్ సర్కిల్ ఎస్ఈగా వెళ్లారు. ఈమేరకు జిల్లా పరిధిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు కార్యాలయ పరిధిలోని అధికారులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఈ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ నరసింహారావు విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు వదల మూలంగా తెగిన చెరువు కట్టలకు ప్రభుత్వ అనుమతి మేరకు త్వరితగతిన మరమ్మత్తులు చేసి ఆయకట్టు పరిధిలోని రైతాంగానికి సాగునీరు అందిస్తామని తెలిపారు.

హామీలు అమలు చేయకపోతే అగ్రహానికి గురికావడం ఖాయం
సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్
సమస్యల అధ్యయనానికి ఇంటింటికి సీపీఐ(ఎం)
నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తొర్రూర్ మండలం ఖానాపురం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరిక నిర్మూలన మా ఎజెండా, మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల మీద అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) అనే నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వాల మెడలు వంచి సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నం చేస్తామని వారు ఈసందర్భంగా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని వాటిని అమలు చేయడంలో అలసత్వం చూపిస్తున్నాయని, వాటితో వెంటనే అమలుపరచకపోతే ప్రభుత్వాలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఈ సందర్భంగా అన్నారు. 57సంవత్సరాలు దాటినా వాళ్లకు పింఛన్‌లు ఇస్తానని చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్లే ఓటమి పాలయ్యారన్నారు. గ్రామంలో అన్ని బజార్లకు కరెంటు స్తంభాలు లేక వీధి దీపాలు రావడంలేదని, కొత్త పెన్షన్లు అమలు కావడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా పథకం ద్వారా పెంచి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సంవత్సర కాలంగా అమలు చేయలేదని, రూ.రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు ఉన్నాయి తప్ప, సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వల్ల బజార్లు బురదమయంగా ఉన్నాయని, వర్షాకాలం వస్తే ఇబ్బందిగా ఉందని ప్రజలు ఈసర్వే సందర్భంగా సర్వే బృందం దష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని లేనిఎడల ఈసమస్యలు ఉన్న ప్రజలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, మండల నాయకులు బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, ఎండి మైపాషా, ధరావత్ ప్రవీణ్, సాంబయ్య, శ్రీను, వెంకన్న, గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఏకైక లక్ష్యం



సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య
నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఏకైక లక్ష్యమని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని 30 వార్డులోని హనుమంతరావు నగర్ కాలనీలో సీపీఐ(ఎం) వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యలపై అధ్యయనం కార్యక్రమాన్ని సూర్ణపు సోమయ్య ప్రారంభించారు. ఈ ప్రారంభ సభ సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు, మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల బతుకుల్లో మార్పు రావటం లేదని, పాలకులు వారి యొక్క వ్యక్తిగత ప్రయోజనాలకే పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. మానుకోట పట్టణంలోని 36 వార్డులలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సమస్య లను అధ్యయనం చేస్తున్నారని, సర్వే బృందం నోటీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించాలని, మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ మాట్లాడుతూ 30 వార్డులోని హనుమంతరావు నగర్ కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలి నీటి సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని ప్రజలకు సరఫరా చేసే బావిపై కప్పు లేకపోవడంతో చెత్తాచెదారం పడి నీటిని సరఫరా చేయడంతో ప్రజలకు ఒంటినిండా దురదలు, అంటువ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో సైడ్ కాలువలలో ఉన్న చెత్తను తీసి వారం రోజులైనా ఎత్తకపోవడం వలన అనేక అంటువ్యాధులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ప్రతి మహిళకి రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు గాడి పెళ్లి ప్రమీల, వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు చీపిరి యాకయ్య, స్థానిక శాఖ కార్యదర్శి మాదాసు రాజు కమిటీ సభ్యులు గుండా ఉపేంద్ర, గూగులోతు భద్రమ్మ, ముత్యాల దుర్గమ్మ, ఇరుకుల బాబు, బోడ శంకర్, చాగంటి వీరన్న, మాదాసు రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న
నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని కాచికల్ స్టేజి నుండి మేచరాజుపల్లి గ్రామ వరకు వెళ్లే రోడ్డు నిర్మాణం పనులు తొందరగా పూర్తి చేసి ఆగ్రామాలకు బస్సు సౌకర్యం తక్షణమే కల్పించాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గూడెం కాచికల్ రామాంజపురం సొసైటీతండాలో సర్వే నిర్వహించిన అనంతరం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అకాల వర్షాలకు కొన్ని గ్రామాలలో చెరువు కట్టలు తెగిపోయిన వాటిని ఇంతవరకు పట్టించుకోలేదని, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా కట్టను మరమ్మత్తులు చేసి వెంటనే ఆగ్రామాల చెరువులకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని చెరుకులోకి నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నెల్లికుదురు మండలంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి స ర్వేలో భాగంగా కాచికల్, ఎర్రబెల్లి గూడెం, రామాంజపురం, సొసైటీ తండా సర్వే నిర్వహించగా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా కాచికల్ స్టేజి నుంచి మేచరాజుపల్లి వరకు రోడ్డు గుంతల మయంగా ఉండటం వలన ఆర్టీసీ బస్సు రాకపోవడం వల్ల ప్రజల సౌకర్యార్థం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎర్రబెల్లి గూడెం ప్రజలకు భూములు అంతంతమాత్రంగా ఉన్న వారికి పట్టాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలలో ఉపాధి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రైతు భరోసాను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు మండల నాయకులు బాబుగౌడ్, దస్తగిరి, గణపురం ఎల్లయ్య వెంకన్న, అశోక్, శ్రీను, కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే 365 రోడ్ అసంపూర్తి పనులు పూర్తి..
కొనసాగుతున్న రాకపోకలు..
నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్- వరంగల్ జిల్లాల సరిహద్దు నేషనల్ హైవే 365 రోడ్డు అసంపూర్తి పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. బుధవారం నుండి రాకపోకలు కొనసాగుతున్నాయి మహబూబాబాద్ వరంగల్ జిల్లాలో సరిహద్దు అయిన మండలంలోని భూపతిపేట గ్రామ శివారు నుండి, వరంగల్ జిల్లా వేప చెట్టు తండా వద్ద బ్రిడ్జి నిర్మాణం రోడ్డు నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఈనేషనల్ హైవే పైన వచ్చి వెళ్లే వాహనాలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఎన్నో ప్రమాదాలు జరిగాయి. నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులు కాంట్రాక్టర్లకు పలుమార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేక చొరవ చూపి వెంటనే నిలిచిపోయిన పనులు ప్రారంభించాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అంతే కాకుండా మహబూబాబాద్ జిల్లా పర్యటన ముగించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన వెళ్లారు. అప్పటినుంచి అసంపూర్తి పను లను ముమ్మరం చేశారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ఒకపక్క బీటి రోడ్డు పూర్తి చేసి బుధ వారం నుండి రాకపోకలను ప్రారంభించారు. దీంతో వాహన దారులకు ఇకనుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈజాతీయ రహదారి ద్వారా ప్రయాణం చేయవచ్చు. ములుగు జిల్లా మల్లంపల్లి నుండి ప్రారంభమైన నేషనల్ హైవే 365 రోడ్డు నల్గొండ జిల్లా నకిరేకల్ వరకు రోడ్డు పూర్తయింది. మం డలంలోని బొద్దుగొండ గ్రామంలో ఉన్న అసంపూర్తి రోడ్డును, అలాగే మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, భూపతి పేటలో సెంట్రల్ లైటింగ్, అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
నవతెలంగాణ-పెద్దవంగర:



పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కేశబోయిన రామరాజు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆయన బుధవారం రామరాజును పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తలు అధైర్య పడొద్దు, అండగా ఉంటానని భరోసా కల్పించారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు కూకట్ల యాకన్న కూతురు అక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవానికి హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్, సుధీర్, మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్, యూత్ నాయకులు సుభాష్ తదితరులు ఉన్నారు.



మండల అభివృద్ధికి సహకారం చేద్దాం
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి
కేసముద్రం మున్సిపాలిటీకి ఐదు గ్రామాలు ఏకగ్రీవ తీర్మానం
నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో విలేకరుల సమావేశంలో కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ కేసముద్రం మండలాన్ని మున్సిపాలిటీగా, ఐదు గ్రామపంచాయతీలుగా ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కేసముద్రం మున్సిపాలిటీకి సహకరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాంనాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి, కేసముద్రం ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. కేసముద్రం మండల మున్సిపాలిటీతో పాటు 30 పడకల ఆసుపత్రి ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్ గ్రామాలకు 33 కేవీ సబ్ స్టేషన్లు మంజూరు చేయడం, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కేసముద్రం మండలానికి రోడ్లు నూతనంగా నిర్మాణం, వెడల్పు చేసుకోవడానికి రూ.70 నుండి 80 కోట్ల వరకు మంజూరు చేయించడం జరిగిందని, కేసముద్రం మున్సిపాలిటీ మరో ఆరు నెలల్లో అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దస్రునాయక్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, ఓలం రమేష్, అయూబ్‌ఖాన్, యాదగిరి నాయకులు బండారు వెంకన్న, దయాకర్, ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, సురేష్ సుధాకర్, నాగరాజు సామల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి
నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని తొర్రూర్ వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ అను మాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహి స్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడలను పరిశీలించారు. అనంతరం బుధవారం నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నెం సోమిరెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రావుల కిషన్‌రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి
నవతెలంగాణ-తొర్రూరు



క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్ హైస్కూల్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి క్రీడలు నిర్వహించడం ద్వారా వారిలో నైపుణ్యం పెరుగుతుందన్నారు. ఈ క్రీడల వలన వారు మంచి గుర్తింపు పొందుతారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ ఎస్సై ఉపేందర్, ఎంఈఓ బుచ్చయ్య, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, శాట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సోమశేఖర్‌కు భారత సేవారత్న పురస్కారం ప్రధానం
నవతెలంగాణ-తొర్రూరు

వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు వాసి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జిలుకర సోమశేఖర్ కు అరుదైన గౌరవం దక్కింది. సోమశేఖర్ వైద్యరంగంలో చేసిన విశేష యఔషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ 'భారత సేవా రత్న' పురస్కారాన్ని ప్రధానం చేసింది. తాజాగా హనుమకొండ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జి.శ్రీనివాసరావు సోమశేఖర్‌కు పురస్కారాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యం అందించడం, ఆరోగ్యశ్రీ చికిత్సలు, క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో సోమశేఖర్‌కు మంచి పేరు ఉంది. వైద్య సేవలు అందించినందుకు గాను గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి భారత జ్యోతి పురస్కారం, ప్రభుత్వం తరపున కలెక్టర్ల చేతుల మీదుగా పురస్కారాలు, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం హుజురాబాద్ ఏరియా ఆస్పత్రి వైద్యునిగా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి కష్టపడి వైద్యునిగా ఎదిగానని, ఈపురస్కారం తన బాధ్యతను పెంచిందని, పేదలకు వీలైనంత మేర వైద్య సేవలు అందిస్తూనే ఉంటానని తెలిపారు.



వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

తాడిచెర్ల ప్రాథమిక వైద్యాధికారి వినయ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి వినయ్ భాస్కర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్ర మైన తాడిచెర్లలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవాలందించాలన్నారు. లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మందులు, రోజువారీ రిజిస్టర్ తనిఖీ చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన శీలం సమ్మిరెడ్డి తల్లి సురందమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పరా మర్శించి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. కార్య క్రమంలో భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాదాసి మహేందర్, గంధం సారయ్య, అమరేందర్‌రెడ్డి, అరెల్లి శేఖర్, శీలం అనిల్‌రెడ్డి, మండల శ్రీనివాస్‌రెడ్డి, ఎలబోయిన రాజేందర్, సర్వోత్తమ్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు, అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపర్ వైజర్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో 4423 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 6గంటలకు పరీక్షా కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. 17పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. 17మంది చీఫ్ సూపర్‌వైజర్లు, 37మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్‌వైజర్‌తో పాటు 17మంది అబ్జర్వర్లను నియమించామని తెలిపారు. ఐదు రూట్లుగా విభజించి ఐదుగురు రూటు అధికారులను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ఆత్యంత భద్రత మధ్య పోలీస్ ఎస్కార్ట్‌తో క్లోస్డ్ వాహనాలలో తరలించాలని తెలిపారు. 10మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన అభ్యర్థులను స్క్రైబ్స్‌గా నియమించనున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనపు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో రెండు రోజులు పరీక్ష జరుగుతుందని ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసేస్తారని అన్నారు. అభ్యర్థులను నిశిత పరీక్ష తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మహిళల తనిఖీ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించాలని తెలిపారు. జిరాక్స్ కేంద్రాలు మూసివేపించాలని స్పష్టం చేశారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డు లేకపోతే అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సి పల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం ను ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లాడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రతి 30నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని సూచించారు. అనంతరం ఏర్పాట్లుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో ఆర్డినేటర్ వెంకన్న, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్సూర్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడి అమానుషం

ఐజేయు జిల్లా కోశాధికారి కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



హైదరాబాదులో సినీ నటుడు మోహన్‌బాబు పాత్రికేయులపై దాడి చేయడం అమానుషమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజెయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు సెలబ్రిటీ మోహన్‌బాబు కుటుంబ విషయంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు అందించాలన్న కవరేజీలో భాగంగా వెళ్లిన పాత్రికేయులపై సినీ నటుడు మోహన్‌బాబు రౌడీ మాదిరిగా వ్యవ హరించి దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. భవిష్యత్తులో పాత్రికేయులపై ఇలాంటి దాడులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత్రికేయులపై దాడి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తయారు చేయాలని అన్నారు.

భూపాలపల్లి టౌన్ : సినీ నటుడు మంచు మోహన్ బాబు ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటన కవరేజ్ కోసం ఉదయం టీవీ 5 జర్నలిస్ట్‌పై రాత్రి టీవీ 9 వీడియో జర్నలిస్టు పై మైక్ లాక్కుని మోహన్ బాబు దాడి చేసి కొట్టడం హేయమైన చర్య. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరించడం తో పాటు జర్నలిస్టు పై దాడి చేసిన నటుడు మోహన్‌బాబుపై కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని టీయూడబ్ల్యూజే ఐజేయు భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీశ్, సామంతుల శ్యామ్ లు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేయడం జరిగింది.

రాష్ట్రస్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాష్ట్రస్థాయి గణిత ప్రతిభపాటవ పరీక్షకు మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాంబాబు తెలిపారు. రేగొండ నుండి పదవ తరగతి చదువుతున్న ఏ ప్రవీణ్, బి వరుణ్‌సాయి పరీక్షకు హాజరవగా ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పాటవ పరీక్షకు ప్రథమ ద్వితీయ ర్యాంకులు కైవసం చేసుకోగా రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఆలబోజు వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ గణితశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, మానస, అశోక్, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

గణపురం : మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కె రామ్‌చరణ్ తెలంగాణ మ్యాథమెటిక్స్ డిస్టిక్ లెవెల్ టాలెంట్ టెస్టులో ఎంపిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో ఉపాధ్యాయుడు అశోక్ తెలిపారు. జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో జరిగే టాలెంట్ టెస్టులో పాల్గొంటారని తెలిపారు.

మహదేవపూర్ : తెలంగాణా గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో మహదేవ్‌పూర్ జెడ్పీఎస్ఎస్ (బాయ్స్) విద్యార్థులు ఎస్ అభిచరణ్ ద్వితీయ స్థానం, పి సందీప్ తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను వారికి శిక్షణనిచ్చిన గైడ్ టీచర్స్ శ్రీలత, అనిల్‌కుమార్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి అభినదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, లచ్చయ్య, సుధయ్య, సమ్మయ్య, అనిత, శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించాలి

తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్

అడవుల రక్షణపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు



అడవిలో అగ్ని ప్రమాదాల నివారించాలని అటవీ శాఖ తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్ పశువుల కాపర్లు, రైతులు, ప్రజలకు సూచించారు. బుదవారం మండలంలోని కొయ్యూర్‌రేంజ్ పరిధిలోగల తాడిచెర్ల బిట్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రేంజర్ మాట్లాడారు. అటవీ రక్షణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఫైర్‌లైన్లు చేస్తూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోయర్లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ నష్టం పెద్దగా జరుగుతుందని తెలిపారు. వన్యప్రాణుల ఆవాసం చెదిరి విలువైన వక్ష సంపద కనుమరువ వుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. చిన్నచిన్న చెట్లను మేతకు నరికితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు మహేందర్, పద్మఅంజలి గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో అనేక కార్మిక సమస్యలపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) చర్చించిందని ఆ సంఘం భూపాల పల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమరయ్య భవన్ లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని జిల్లా కేంద్రంలో ఉన్న డాక్టర్ల కొరతను నివారించాలని, కృష్ణ కాలనీ, కారల్‌మార్క్స్ కాలనీ, కష్ణ కాలనీ డిస్పెన్సర్‌లు రెగ్యులర్‌గా నడపాలని, రామప్ప కాలనీలో నూతన డిస్పెన్సరీ లను ఏర్పాటు చేయాలని స్ట్రక్చర్ మీటింగ్‌లో కోరడం జరిగిందన్నారు. ఏరియా ఆసుపత్రిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో నెలవారీగా మీటింగ్ నిర్వహించాలని కోరామని తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది అదనపు సమయం సేవలకు ఓటి, ఓడి చెల్లించాలని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో క్వార్టర్స్ సమస్యలు అనేకం ఉన్నాయని, క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయని, వైరింగ్ సమస్యలు, రూఫ్ వాటర్ లీకేజీలు, తలుపులు కిటికీలు, ఇతర సివిల్ రిపేర్లు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. రామప్ప కాలనీలో ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, కూరగాయల మార్కెట్, స్మశాన వాటిక, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. కే టి కే ఓ సి త్రీ లో సిమ్ 2 నుండి సిమ్ 3 టన్నెల్ రైడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కమ్యూనిటీ హాల్స్ లలో సదుపాయాలు కల్పించాలని, మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని స్ట్రక్చర్ మీటింగ్‌లో కోరినట్టు తెలిపారు. తదనంతరం స్థానిక యాజమాన్యం సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరి స్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించే ఏఐటీయూసీని కార్మికు లంతా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సమ స్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించిన జీఎంకు ఏఐటియుసి పక్షాన కృతజ్ఞతలు తెలి పారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ చేయాలని పిఆర్‌టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్ కోరారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం పీఆర్‌టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..పదేండ్లకు పైగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సుదీర్ఘకాలం సేవలు అందిస్తూ ప్రభుత్వాలు సక్రమంగా నిలవడానికి మాత్రమే కాకుండా విద్యా పరిధికి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ధీటుగా సేవలందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ జీవన విధానంలో అభద్రతా భావానికి గురవుతూ చాలీసాలని జీతంతో సతమతమవుతున్నారని, సర్వ శిక్ష అభియాన్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అన్‌ఫిట్ కార్మికులు సన్మానానికి తగరా ?

- ఎస్సీ, ఎస్టీ సింగరేణి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎంవీ రావు

నవతెలంగాణ-కోల్ బెల్ట్



సింగరేణిలో సుదీర్ఘ సేవలందించి మెడికల్ అన్‌ఫిట్ ద్వారా రిటైర్ అయిన కార్మికులు సన్మానానికి తగరా ? అని ఎస్సీ, ఎస్టీ సింగరేణి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎంవీ రావు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహజంగా ప్రభుత్వ రంగ సంస్థలలో 60ఏండ్ల వయస్సు వరకు సేవ చేసిన ఉద్యోగులను రిటైర్‌మెంట్ సమయంలో సన్మానించడం సహజం. సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన కార్మికుడికి సింగరేణి యాజమాన్యం గౌరవంగా పదవీ విరమణ రోజున వారి కుటుంబ సభ్యుల సమక్షంలో, కార్మికుల సమక్షంలో దంపతులను పూల దండలు, శాలువాతో సత్కరించి, ఒక సూట్‌కేస్‌ను బహుమతిగా అందించడం, చేసిన సేవలకు గాను గుర్తుగా ప్రశంసాపత్రం అందించడం ఆనవాయితీ. మరి అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికులు ఏం పాపం, అన్యాయం చేశారని సత్కారం చేయడం లేదు? వారు కూడా దాదాపు 30 నుండి 35ఏండ్లకంపెనీ బొగ్గు ఉత్పత్తి లో భాగస్వాములన్న విషయాన్ని మరవ రాదని గుర్తు చేశారు. మెడికల్ అన్ ఫిట్ అయినంత మాత్రాన ఆ కార్మికుడు చేసిన సేవలను గుర్తించక పోవడం ఆ కార్మికుడిని మనం అవమానించినట్టే అవుతుందని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈ వివక్ష మాని జనవరి, 2025 నుండి అన్ ఫిట్ అయిన కార్మికులతో పాటు సన్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి, బ్రాంచ్ సెక్రటరీ మండల శ్రీనివాస్, దశారపు సంజీవరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని వంటగది క్లాస్ రూమ్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ భూపాలపల్లి ప్రభుత్వం పాఠశాలలో వున్న వంట గది శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. భోజనం రుచికరంగా లేకపోవడంతో విద్యార్థులు ఇంటి వద్ద నుండే భోజనం తెచ్చుకుంటున్నారని తెలిపారు. భోజనశాల (డైనింగ్ హాల్) నిర్మాణం సగంలోనే ఆపడంతో విద్యార్థులు తరగతి గదిలోనే భోజనం చేస్తున్నారని. విద్యార్థులకు సరేనా మూత్రశాలలు మరుగుదొడ్లు లేవని అన్నారు. కనీసం చేతులు కడుక్కోవడానికి సదుపాయాలు లేవని. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినపటినుండి వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న అధికారులు వాటిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు వారంలో ఒకసారి హాస్టల్‌ను, ప్రభుత్వ పాఠశాలను పర్యటించాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీఏసీఎస్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఇప్ప మొండ య్య అన్నారు. ఈ సందర్భంగా మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్నారని, ఇప్పటికే 281క్వింటాల్ ధాన్యానికి రూ.1.40.500 ఇచ్చిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులు టోకెన్ ఇస్తారని, కాంటా నిర్వహించిన వెంటనే నిర్వాహకులు ధాన్యం విక్రయించిన రైతుకు రశీదు ఇవ్వడం జరుగుతుందన్నారు.

శుభ కార్యాలకు హాజరైన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య-పద్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకకు బుధవారం మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ఆశీర్వదించారు. వెలిశాల గ్రామానికి చెందిన రమాదేవి సంపత్‌రావు కూతురి వివాహ వేడుకలకు, టేకుమట్లకు చెందిన పెద్దోజు రాధిక-రాజు కూతుర్ల ఫల పుష్పాలంకరణక వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. వెలిశాల గ్రామానికి చెందిన మారం శ్రీనివాస్-రజిత కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్వామిరావు, సంపత్‌రావు, ఎలాబోయిన రాజేందర్, జంగపెల్లి సారయ్య, సరోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కేటాయించడంలో నిర్లక్ష్యాన్ని వీడాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటా యించడంలో నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని ఎమ్మా ర్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని భాస్కర్‌గడ్డలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్‌బెడ్ రూంఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కూడగట్టుకొని డబల్ బెడ్‌రూం బాధితుల పక్షాన పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్-టీఎస్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్ మాదిగ, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి మాదిగ, నితిన్, రవీందర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య కుమారుడు-రేణుక వివాహానికి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్, జిల్లా నాయకులు దొంతుల శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, కుమార్, కుమార్ ఉన్నారు.

బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాలకార్మిక వ్యవస్థను బాల్యవివాహాలను అడ్డుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని (జెఆర్సి కె ఎస్ సి ఎఫ్) డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శాస్త్ర తిరుపతి అన్నారు. జయశంకర్ భూపా లపల్లి జిల్లాలో స్త్రీ హింసపై అవగాహన సదస్సు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్స్(జే ఆర్ సి- కే ఎస్ సి ఎఫ్) సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో రాజ్ కమల్‌రెడ్డి డిస్టిక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ఆధ్వర్యంలో మంగళ వారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక పక్షోత్సవాలు ముగింపు సందర్భంగా డిస్టిక్ కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో బాలికలపై స్త్రీలపై జరుగుతున్న లైంగికంగా సామాజికంగా మానసికంగా శారీరికంగా వేధిస్తూ అవసరాలు తీర్చే ఆట బొమ్మగా చూస్తున్న పురుష అహంకార వైఖరిని ఆలోచన విధానాన్ని ఖండించాలన్నారు.

సరస్వతి నది పుష్కరాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సరస్వతి నది పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా బుధవారం ఆర్కిటెక్ తానియా బృందం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం ఆవరణ పుష్కర ఘాట్లు పార్కింగ్ స్థలాలను పరిశీలించి రూట్ మ్యాప్స్ తయారు చేయుటకు ఏర్పాటు పరిశీలిస్తున్నారు. వారి వెంట ఈవో మారుతి పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు

ధ్వజ స్థంభం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ ఆది ముక్తీశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ కార్యక్రమం మహదేవ వేదపాఠశాల (అచ్చులాపూర్) ప్రధాన అధ్యాపకులు దుద్దిళ్ల మనోహరశర్మ అవధాని ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. బుధవారం సాయంత్రం 4:30 నుండి రాత్రి 8:30 వరకు మంగళ వాయిద్యములతో వేద స్వస్తివాచకములతో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం ప్రతిష్టా సంకల్పం రూత్విక్ వరణం రక్షాబంధనం పంచగవ్య ప్రాసన యాగశాల ప్రవేశం అఖండ దీప స్థాపన నవగ్రహ వాస్తు యోగిని క్షేత్రపాల సర్వతోభద్ర మండల దేవత స్థాపన పూజలు అగ్ని ప్రతిష్ఠాపన జలాధివాదం సంప్రోక్షణ ధాన్యాధివాసం పుష్పాదివాసం ఫలాదివాసం శయ్యాది వాసములు హారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యని ర్వహణాధికారి ఏ.మారుతి సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, గ్రామస్తులు, భక్తులు, అర్చకులు వేదపండితులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై సమావేశం

నవతెలంగాణ-గణపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ము సాయిదా పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీ నాయ కులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు పోలింగ్ కేంద్రాలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దమేర కిరణ్

నవతెలంగాణ మహబూబాబాద్

ఈ నెల 26 27 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామర కిరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం నిరంతరం విద్యారంగ సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రానున్న రోజులలో మహబూబాబాద్ జిల్లాలో విద్యారంగ సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు కో కన్వీనర్ గుగులోత్ సూర్య ప్రకాష్ మరియు జిల్లా నాయకులు సింహాద్రి వీరన్న మహేష్ పవన్పాల్గొన్నారు.

11వ ప్రపంచ వ్యవసాయ గణనపై శిక్షణ కార్యక్రమం

నవ తెలంగాణ మహబూబాబాద్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఐడీఓసి హాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారులకు, విస్తరణాధికారులకు, మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ అధికారులకు 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి పెద్ది సుబ్బారావు మాట్లాడుతూ ఈగణన రెండు దశలలో జరుగునని రెండవ దశలో 70 గ్రామాలలో 57 మంది విస్తరణ అధికారులు పాల్గొంటారని. మూడవ దశలో 29 గ్రామాలలో ఏడు శాతం ఆధారంగా తీసుకున్న గ్రామాలలో ఇన్ పుట్ సర్వేని మూడవ దశలో 2022-23 సంవత్సరం ను ఆధారం చేసుకొని మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ అధికారులు చేస్తారని తెలిపారు. ఈ రెండవ దశలో 2021 - 22 ఆధార సంవత్సరం తీసుకొని ఆ సర్వే నంబర్లలో ఏ ఏ పంటలు వేశారు వాటి దిగుబడి వివరాలను సేకరిస్తారు. ఈ వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారన్నారు. ఈ సర్వేని గడువు లోపల పూర్తి చేయాలని సిపిఓ కోరారు. తదుపరి వ్యవసాయాధికారి. మాస్టర్ ట్రైనర్ విజయలక్ష్మి స్టాటిస్టికల్ ఆఫీసర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ శిబిరాన్ని కొనసాగించారు.



మధ్యాహ్న భోజన వంట కార్మికుల ధర్నా

నవతెలంగాణ-ములుగు

మెనూ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు రెండు కూరలు, మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారనీ, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేసే విధానాన్ని విరమించుకోవాలనీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, (ఏఐటియుసి) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంత్రి సీతక్కకి వినతిపత్రం అందించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు వంట కార్మికులు ర్యాలీగా బయలుదేరి మసీద్ సెంటర్లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు చిన్న పిల్లలకు రూ,6-9, పెద్దపిల్లలకు రూ,9-29,ఈ నెల నుండి ఇస్తున్నారు, కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ.5లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ.7 నుండి రూ 8కి లభిస్తుందనీ, ఇలాంటి పరిస్థితుల్లో మెనూ చార్జీలు పెంచకుండా రెండు కూరలు, మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారో కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక సారి ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, నాయకులు ముత్యాల రాజు,కొక్కుల రాజేందర్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు, సామల రమ, గున్నాల రాజకుమారి, జనగాం శోభ,పోరెడ్డి ప్రమీల,గడ్డం భారతి, కుడుములు సమ్మక్క,భాగ్య, స్వరూప, రవీంద్ర, నవలోక, పోచమ్మ, లక్ష్మి, ప్రమీల, రాజకుమారి, తులసి, సమ్మక్క,సరోజన, లక్ష్మి, లక్ష్మి,అమీన పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు..! ఆ అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్







ఆ అధికారి మృతి ఆదివాసీలకు తీరని లోటు
- గుండెపోటుతో మృతి.. అటవీ సంపదకు అపశృతి
- అడవి బిడ్డలకు అండగా.. గిరిజనులకు అపన్నహస్తం
స్ఫూర్తి నింపిన కీర్తిశేషులు వజ్జ లక్ష్మీనర్సు
- శోకసముద్రంలో ఆదివాసి గ్రామాలు

నవతెలంగాణ -తాడ్వాయి

అటవీ శాఖ సెక్షన్ అధికారి (ఎఫ్ ఎస్ ఓ) కీర్తిశేషులు వజ్జ లక్ష్మీనర్సు చిన్న తనం నుంచి పల్లె వాతా వరణంలో పెరిగిన ఆయనకు గ్రామీణుల కష్టాలు బాగా తెలుసు. ఆయన 25 మార్చ్ 1964లో జన్మించారు. పేద ఆదివాసి కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదివి, అటవీ శాఖలో 1991 అక్టోబర్ నెలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్గా మొట్టమొదట ఉద్యోగంలో చేరి బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన అటవీ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ, అటవీని సంరక్షిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఏజెన్సీలో అడవుల పెరుగుదలకు ఎంతో కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగా అటవీ శాఖలో ఆయన సేవలను గుర్తించి "ఫారెస్ట్ బీట్ ఫీసర్" నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్గా 2005లో ప్రమోషన్ పొందారు. అనంతరం 2017లో ములుగు జిల్లా మంగపేట మండలంలోని నరసింహసాగర్ లో అటవీ శాఖలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్గా విధులు నిర్వహించారు. మళ్లీ 1991లో మళ్లీ తాడ్వాయి మండలంలో విధుల్లో నిర్వహించారు. ప్రస్తుతం గుండెపోటుతో మృతి చెందే వరకు కాటాపూర్ సెక్షన్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉన్నట్టుండి విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఒక రోజు ఈనెల నవంబర్ 29, 2024 నాడు గుండెపోటుతో కీర్తిశేషులు వజ్జ లక్ష్మీనర్సు మృతి చెందారు. ఆయన మృతితో అటు అటవీ శాఖలో, ఇటు ఆదివాసి గూడాలలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఏజెన్సీ గ్రామాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. ఆయన అటవీ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అటవీ శాఖ ఉద్యోగులలో, పేద ప్రజలకు ఆపద్బాంధవుడు గా మేలిగాడు. అడవి బిడ్డలకు అండగా గిరిజనులకు అప్పన్న హస్తం స్ఫూర్తి నింపుతూ, అందరికీ కష్టాల్లో పాలుపంచుకున్నాడు. ఆశయం ముందు అలసట ఎరుగని వ్యక్తి కీర్తిశేషులు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వజ్జ లక్ష్మీనర్సు. కీర్తిశేషులు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వజ్జ లక్ష్మీనరసి, అతని భార్య లక్ష్మి, తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో హెచ్ డబ్ల్యుఓగా విధులు నిర్వహిస్తారు. భార్యా భర్తలిద్దరూ ఉద్యోగం చేసుకుంటూ ఉద్యోగంతో పాటు ఇద్దరు కలిసి సమాజానికి తమ వంతు సహాయం చేసేవారు. ఆయన మృతి అటవీ శాఖకు, ఆదివాసి లోకానికి తీరని లోటును తలపిస్తుంది. ఆయన గుండెపోటుతో మృతి చెందిన మరణ వార్త అటవీ శాఖ ఉద్యోగుల్లో, ఇటు ఏజెన్సీలో ఆదివాసిగూడలో కలకలం లేపింది.. ఆయన మృతి ఆదివాసీలోకానికి పేద ప్రజానీకానికి తీరని లోటు.



నూతన వధూవరులకు సీతక్క ఆశీర్వాదం

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతక్క వద్ద పని చేస్తున్న క్రాంతికుమార్ వివాహ మహోత్సవానికి మంత్రి సీతక్క బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని సోమలగడ్డ క్రాస్ వద్ద పన్నాల శ్రీనివాసరెడ్డి కళ్యాణ మండపంలో ఈ వివాహం జరిగింది. ఈ వివాహానికి మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ అధ్యక్షులు బానోత్ రవిచందర్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మినీ మేడారం అభి వృద్ధి పనులు ఆదివాసులకు కేటాయించాలి

గిరిజన అభ్యుదయ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముద్దబోయిన రవి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లాలో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద జాతరగా చెప్పుకుంటున్న మేడారం సమ్మక్క- సారలమ్మ మినీ మేడారం జాతర భక్తుల సౌకర్యార్థం కొరకు ప్రభుత్వం సబ్ ప్లాన్ బడ్జెట్ నిధులు మంజూరు చేస్తుంది. ఈ పనులు స్థానిక ఆదివాసి గిరిజనులకే కాంట్రాక్ట్ ఇవ్వాలని ములుగు గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ముద్దుబిడ్డ రవి డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి, గిరిజనేతర గుత్తేదారులు కాంట్రాక్టర్లు ఆదివాసి నిరుద్యోగ యువకులకు ఆదివాసి సంఘాలకు పనులు దక్కకుండా ఇంజనీరింగ్ అధికారులకు డబ్బులు ఇస్తూ ఏజెన్సీలో అమాయక ఆదివాసులను ఇంకా వెనుకబాటుకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంట్రాక్టర్లు ఆదివాసీలను అణచివేస్తున్నారని ములుగు జిల్లా గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు రవి ఆరోపించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గత ఫిబ్రవరి నెలలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో అభివృద్ధి పనులు ఆదివాసులకు ఇవ్వాలని పలు దరఖాస్తులు పెట్టిన కూడా ఇంజనీరింగ్ అధికారులు గుప్తదారులు ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోతూ ఆదివాసి సంఘాలను మోసం చేస్తున్నారని తెలంగాణ హైకోర్టు ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేశామన్నారు. ప్రభుత్వాలు మారిన ఇంజనీరింగ్ అధికారులు మారటం లేదని, మార్పు రావటం లేదని తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారు చొరవ తీసుకొని ఏజెన్సీలో అభివృద్ధి పనులు ఆదివాసి కాంట్రాక్టర్లకు, ఆదివాసి నిరుద్యోగ యువకులకు, ఆదివాసీ ప్రజాసంఘాల కు పనులు కేటాయించి ఉపాధి కల్పించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మినీ మేడారం జాతరకు శాశ్వత పనుల, అభివద్ధి పనులు స్థానిక ఆదివాసి నిరుద్యోగ యువకులకు ములుగు జిల్లా నిరుద్యోగ ప్రజా సంఘాలకు అభివృద్ధి పనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మరొకసారి తెలంగాణ హైకోర్టులో కేసు నమోదు చేస్తున్నామని హెచ్చరించారు. ఏజెన్సీలో ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులకు అమ్ముడు పోకుండా వెనుకబడిన అట్టడుగు ఆదివాసులకు పనులు కల్పించాలని, ఆర్థికంగా సామాజికంగా వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన మేడారం మహా జాతరలో ఏటూర్ నాగారం ఐటీడీలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎరుకల లక్ష్మణ్ అనే వ్యక్తికి 40 లక్షలు పనులు, సంతసేవలాల్ గిరిజన సొసైటీకి 70 లక్షలు పనులు అప్పగించి, ఆదివాసి కాంట్రాక్టర్లను ఆదివాసి సంఘాలను మోసం చేశారని అన్నారు. ఇకనైనా ఐటీడీఏ అధికారులు గిరిజనులను అభివృద్ధి చేయటానికి కానీ, ఆదివాసీలను మోసం చేయటానికి కాదు అని తెలిపారు. ఆదివాసుల కోసం పనిచేయండి అంతేకానీ గిరిజనేతర కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులకు పర్సంటేజీలకు అమ్ముడుపోకండి అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారిన, ప్రభుత్వ అధికారులు మారటం లేదు. ఆదివాసి సంఘాలు గమనిస్తూనే ఉన్నాయి. ఏదో ఒక రోజున ఉద్యమం మొదలైతే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని చెప్పారు.

కల్వకుంట్ల కవితను విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు కోగిల మహేష్

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు కోకిల మహేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఉద్యోగాన్ని వదిలేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి పై, సాంప్రదాయాలు, ఆచారాలపై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ జాగతి కల్వకుంట్ల కవితపై అవాకులు చవాకులు పేలుతున్న బీర్ల ఐలయ్య జాగ్రత్తగా మాట్లాడాలని, అతనికి కవితను విమర్శించే స్థాయి లేదన్నారు. కేసీఆర్, కేసీఆర్ కుటుంబ సభ్యులపై స్థాయిని మరిచి మాట్లాడొద్దని హెచ్చరించారు.

ప్రారంభమైన సీఎం కప్ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రంభోత్సవ కార్యక్రమం ఎంపీడీవో జవహర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ తేజవతి, తాహసిల్దార్ సజన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జవహార్రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా రెండు రోజుల క్రితం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో, ఆటల పోటీలు పెట్టి, వారిలో ఉత్తమ క్రీడాకారులతో ఈరోజు మండలంలో మండల స్థాయి క్రీడలు, కబడ్డీ వాలీబాల్ కోకో, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు ఉంటాయని, మండల పరిధిలో, 350 మంది క్రీడా కారులు వివిధ అంశాల్లో పాల్గొననున్నారని అని వారిలో ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లాస్థాయి సీఎం కప్పు పోటీలకు, ఎంపిక చేసి పంపుతామని తెలిపారు, విశిష్ట అతిథులు, పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఈ క్రీడల్లో, మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు, తమవంతు సహాయం అందజేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్, ఎంపీఓ శరత్, మండల పరిషత్ సూపరింటెంట్ సాయిదుర్గ, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఫిజికల్ డైరెక్టర్లు సుధాకర్, కనకయ్య, రాజు, సరిత, నాగమణి, అవంతిక, శ్రీనివాస్, జగదీష్, సీనియర్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

నిరుపేదల ఆర్థిక భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం వివాహం చేసుకున్న నిరుపేద మహిళల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోనీ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్తో కలసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 59 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఇంచార్జీ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపిడిఓ, ఎంపిఓ, డిప్యూటి తహసిల్దార్, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

మీడియాపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-ములుగ



హైదరాబాద్లో జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్‌బాబుపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం ముఏలుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన చేపట్టారు. మోహన్ బాబు మీడియా ప్రతినిధులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదని అన్నారు. మీడియాపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు ఆరోపించాయి. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ అహ్మద్, పిట్టల మధుసూదన్, జంగిలి కోటేశ్వరరావు, గాదం దేవేందర్, జాలిగం శ్రీనివాస్, నర్రా రఘువీర్, ముకులోతు శరత్, మహమ్మద్ జలీల్, మాట్ల సంపత్, తోట అనిల్ కుమార్, ఆలుగొండ రమేష్, నల్లబెల్లి సాంబయ్య, గుగ్గిళ్ళ సుజన్, బానోతు వెంకన్న, సంజీవ, పొనుగంటి స్వామి, ఆవుల వెంకన్న, సతీష్, సుమన్, బిక్షపతి, హరీష్, హరినాథ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : హైదరాబాదులో సినీ నటుడు మోహన్‌బాబు విషయంలో పాత్రికేయులపై జరిగిన దాడి అమానుషం అని ఈ దాడిని ఒక ముక్త కంఠంతో ఖండిస్తున్నామని లక్నవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మోడం సారంగపాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయులపై దాడిని నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ సజన్ కుమార్ వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు సీపీఐ(ఎం) నాయకులు గుండు రామస్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి నెమలి నరసయ్య సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సామా బుచ్చిరెడ్డి, బత్తిని వెంకట్, తుక్కని ఎల్లారెడ్డి, కళ్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయలోక్ అదాలత్ కేసుల పరిష్కారం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించుకోవాలని బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు ఒక ప్రకటనలో సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు



ఎయిడ్స్ వ్యాధిని 2030 లోపు అంతమొందించాలని, వ్యాధి వ్యాప్తిని అరికట్టాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ, నాకో అండ్ టీజి సాక్స్, మారి సంస్థ సంయుక్తంగా బుధవారం జరుగుతున్న ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం, కమ్యూనిటీ అడ్వైజరి బోర్డు (దిశ) మీటింగ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. పవన్ కుమార్, డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, డెమో సంపత్, మ్యారి ఎన్జీవో ప్రోగ్రాం మేనేజర్ సదానందం పాల్గొన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్సను అందిస్తూ ఎయిడ్స్ వ్యాధిని 2030లోపు అంతమొందించాలని, వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. జిల్లాలో హై రిస్క్ ప్రాంతాల వారీగా టీములు ఏర్పడి, సర్వేలను నిర్వహించి, కొత్త హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి వ్యాధి లక్షణాలను మరియు చికిత్స గురించి అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యం కావించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్. గోపాల్ రావు తెలిపారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ .జగదీశ్వర్ మాట్లాడుతూ, మనుషుల పట్ల వివక్షత చూపరాదని, ప్రతి మనిషి సమాజంలో బ్రతికే హక్కు ఉంటుందని, అటువైపుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఇన్చార్జి డెమో సంపత్, ఎయిడ్స్ కంట్రోల్ క్లస్టర్ మేనేజర్ జ్యోతి ,మారి నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం మేనేజర్ సదానందం, ట్రాన్స్ జెండర్స్, ఫిమేల్ సెక్స్ వర్కర్స్, లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

800 అవుట్లెట్స్ కలిగిన సంస్థ సంగీత మొబైల్ స్టోర్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ- ములుగు

దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద మొబైల్ రిటైల్ 800ంఅవుట్లెట్స్ కలిగిన సంస్థ అయిన సంగీత 178వ షోరూమ్ ని మన తెలంగాణలో మన ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన సంగీత మొబైల్స్ స్టోర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మొబైల్స్ వాడకం చాలా పెరిగిపోయిందని అరచేతుల మొబైల్ ఉంటే ప్రపంచంలో ఏ మూలన ఏం జరిగిందో తెలుసుకోవడం ఈజీ అని మొబైల్ టెక్నాలజీతో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ములుగు లోనే ఫస్ట్ బ్రాండెడ్ మొబైల్ స్టోర్ ని సామాన్య ప్రజలకి సామాన్య ధరల్లో అందుబాటులో ఉండే విధంగా మొబైల్స్. ల్యాప్ టాప్స్ . టీవీస్ . యాక్సెసరీస్ . సులభ వాయిదా పద్ధతిలో కూడా చెల్లించే విధంగా కస్టమర్లకు వెసలు బాటు కల్పిస్తూ సంగీత మొబైల్స్ స్టోర్ఆఫర్స్ అందిస్తుందన్నారు.ములుగు జిల్లా ప్రాంత ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంగీత మొబైల్ స్టోర్ తెలంగాణ స్టేట్ హెడ్ రాజేష్ కట్ల మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే 800ం అవుట్ లెట్స్ కలిగి ఉన్నామని, తెలంగాణలో 178 వ షోరూం ములుగులో ప్రారంభించామని తెలిపారు. దీనిలో సంగీత స్టోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | డిసెంబర్ 12 2024 | www.navatelangana.com

ప్రైవేటు పాఠశాలల కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..

స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి మేకల కృష్ణయ్య

నవతెలంగాణ -మరిపెడ



ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తీర్చిదిద్దుతామని స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి మేకల కృష్ణయ్య అన్నారు. బుధవారం తెలుగు సమితి నెబ్ యూఎస్ఏ సహకారంతో మరిపెడ మండలం చిల్లంచర్ల ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సంపతయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యార్థులకు సహకారం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కషి చేస్తున్న సంస్థ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు బెల్లంకొండ యాకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీశైలం, జె.నరహరి, ఎ.వెంకట్‌రెడ్డి, సీహెచ్.సంతోషిని, పి.సుధాలావణ్య గ్రామస్తులు సాధు సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పిల్లలు గణిత మేధావులుగా ఎదగాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పిల్లలందరూ గణిత మేధావులుగా ఎదగాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ గణిత ఫోరం మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు తాడూరి మాధవాచారి, ప్రధాన కార్యదర్శి దుబ్బాక శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఆర్.శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీవీ రామానుజన్ జన్మదినం సందర్భంగా జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను తొర్రూర్ మండలం మాటేడు ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య చేతుల మీదుగా ప్రశ్నాపత్రాలు ఆవిష్కరించి పరీక్ష నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో మాటేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పెద్దవంగర మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్, గణిత ఫోరం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆడెపు సతీష్, గణిత ఫోరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిరియాల సతీష్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చ సోమయ్య, గణిత ఫోరం ప్రతినిధులు అనిల్ కుమార్ రెడ్డి, వెలి దే సురేష్ కుమార్, మద్ది లింగమూర్తి, బండ శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, శ్రీనివాసరావు, నరేందర్, దత్త ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

జర్నలిస్టులపై దాడికి నిరసన

నవతెలంగాణ-తొర్రూరు

సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడికి నిరసనగా బుధవారం తొర్రూరు పట్టణంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాకు చెందిన పలువురు జర్నలిస్టులు హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు విలేకరులపై దౌర్జన్యానికి పాల్పడిన సంఘటనకు నిరసన కార్యక్రమం చేపట్టారు.

ముగిసిన సీఎం కప్-2024 క్రీడలు

విజేతలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ

సీఎం కప్ 2024 మరిపెడ మండల సాయి క్రీడలు ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి గాదె అనితా దేవి తెలిపారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, మండల పీడీ రాజకుమారి ఆధ్వర్యంలో జరిగిన క్రీడల్లో కబడ్డీ పోటీలలో మరిపెడ ప్రథమ స్థానం, సీతారాంపురం ద్వితీయ స్థానం పొందారు. ఖోఖో లో మహాత్మ జ్యోతిబా పూలే ప్రథమ స్థానం సాధించగా సెయింట్ ఆగస్టీన్ ద్వితీయ స్థానం సాధించారని ఓపెన్ క్యాటగిరిలో సోషల్ వెల్ఫేర్ ప్రథమ స్థానం, ట్రైబల్ వెల్ఫేర్ ద్వితీయ స్థానం పొందారని, రూరల్ విభాగం కబడ్డీలో చిల్లంచర్ల ప్రథమ స్థానం, గుండెపుడి ద్వితీయ స్థానం పొందారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఈక్రీడాకారులు డిసెంబర్ 16న నుండి జరిగే మహబూబాబాద్‌లో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని అనితాదేవి తెలిపారు. ఈకార్యక్రమంలో పీఈటీలు రాజకుమారి, రవీందర్, శ్రీకాంత్, స్వప్న, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని ఎదుళ్లపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల కాలనిర్ణయ ప్రకారం విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా సింధూజ, సబ్జెక్టు ఉపాధ్యాయులుగా రితిక, వర్షిత, రేష్మ, జలంధర్, భాను, చరణ్ చంద్ర, బిందులు పాఠాలు బోధించి అనుభవం గడించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎండీ.మస్తాన్, అంజయ్య, వెంకటేశ్వర్లు, సుజాత, వేణు, కృష్ణ మోహన్, ఎలెంద్ర, రామస్వామి పాల్గొన్నారు.



వైద్య సేవలతోపాటు సామాజిక సేవకు పాటుపడాలి

డాక్టర్ గుండాల మురళీధర్, జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్

నవతెలంగాణ-తొర్రూరు

వైద్య సేవలతో పాటు సామాజిక సేవకు పాటుపడాలని, ఈ విషయంలో తొరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు ముందున్నారని మహబూబాబాద్ జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ గుండాల మురళీధర్ అన్నారు. బుధవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న సందర్భంగా తొరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో కుష్టు వ్యాధితో పేదరికంలో నిస్సాయ స్థితిలో ఉన్న 40 మందికి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గుండాల మురళీధర్ మాట్లాడుతూ నిస్సాయ స్థితిలో ఉన్న లెప్రసీ పేషెంట్లకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ జ్వలిత, డాక్టర్ మిరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, డాక్టర్ నందనల్లను అభినందించి, వైద్య సేవలతో పాటు సామాజిక సేవ చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈతకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్ద వంగర, ప్రధాన కార్యదర్శి ఎదునూరి రేణుక, లయన్ విశ్వేశ్వర్‌రావు, డాక్టర్ మీరాజ్, డాక్టర్ నందనదేవి, డాక్టర్ మానస, డాక్టర్ ప్రియాంక, రాజు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వానకర్ రెడ్డి, సుందరిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై భాష వక్రీకరణను ట్రోల్ చేసిన వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పితీరుతాం

నవతెలంగాణ- కురవి

శీతాకాల అసెంబ్లీ సమావేశాలలోని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ మాటలను కొంతమంది బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దానిని వాళ్లకు అనుగుణంగా పెట్టి యూట్యూబ్‌లో, ఇతర సోషల్ మీడియాలలో ప్రచారం చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిరే మోహన్ రావు తీవ్రంగా ఖండించారు. కురవి మండల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఎలాగైనా ఎమ్మెల్యేను బదనాం చేయాలని కక్షపూరితంగా ఇలాంటి వక్రీకరణ సష్టిస్తున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి, చెప్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షులు బలగాని శ్రీనివాస్, కురవి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని, కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాధ వీరభద్రం, నల్లెల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య, రేకుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లాలునాయక్ , కాంగ్రెస్ నాయకులు కొమర భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య కుటుంబానికి చేయూత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గత ఐదు రోజుల కింద కల్లుగీత వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవ శాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందిన గౌడ కుటుంబాన్ని తొర్రూర్ గౌడ పరపతి సంఘాల నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం. నాంచారి మడూర్ గ్రామంలో కల్లుగీత వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కేశగాని వీరయ్య గౌడ్ తాటి చెట్టు పై నుండి కింద పడి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. 50 కేజీ ల బియ్యంతో పాటు ఆర్థిక సాయం ందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-గార్ల:

గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యాలు ఉన్న క్రీడ కారులను మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, ఎంఈ వో వీరభద్రరావులు అన్నారు. సీఎం కప్ ఆటల పోటీలను మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో శ్రీవేట వెంకటేశ్వర స్వామి క్రీడా మైదానంలో బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మాలోతు శివనాయక్, వీరు నాయక్, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ శివాజీ, వివిధ పార్టీల నాయకులు ధనియాకుల రామారావు, కట్టెబోయిన శ్రీనివాస్, బి.నాగేశ్వరరావు, ఎ.వెంకన్న, బి.సురేష్, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కురవి /సీరోల్

సీరోలు మండలం కోత్తూరు(సి)గ్రామానికి చెందిన దారం కిషన్ రావుతో పాటు పలువుకి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ కొత్తూరు (సి) గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, బుడిగె లక్ష్మయ్య, బోడ రమేష్, కర్ణ, చిప్పరపల్లి వెంకన్న, శ్రీను, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జమాయిల్ పంట ధ్వంసం.

రూ.రెండు లక్షలు నష్టం..

నవతెలంగాణ-కురవి

కురవి గ్రామ రెత్తు నూతక్కి సాంబశివరావు సర్వే నెంబర్ 345, 346, 347లలో గల జామాయిలిన్ తోట 8 ఎకరాల్లో విస్తీర్ణం చేసుకున్నారు. విద్యుత్ ట్రాన్స్‌కో అధికారులు తీగలకు అడ్డు వస్తున్నాయని, ఇష్టం వచ్చినట్టుగా చెట్లను నరికారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రైతు నూతక్కి సాంబశివరావు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే కరెంటు తీగలు అడ్డు ఉన్న చెట్లను కొట్టేవారు. మిగతా మాదిరిగానే లైనుకు అడ్డున్న చెట్లు కొడుతారని అనుకున్నాను. కాని ఇప్పుడు విద్యుత్ అధికారులు కరెంటు తీగల కింద లేకున్నా చెట్లను కూడా ధ్వంసం చేశారని వాపోయారు.తీగలకు అడ్డు లేనివి కూడా ఇష్టం వచ్చినట్టుగా ఎకరం పైన చెట్లను నరికి రూ.రెండు లక్షలు పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించాలని అధికారులను కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చెర్లపాలెంలోని 10వ తరగతి విద్యార్థులకు తమ్మెర శారదా లక్ష్మి నర్సింహారావు ఆర్థిక సహకారం తో లయన్స్ క్లబ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖాధికారి ఎ.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బచ్చయ్య , జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శారదా, శ్రీదేవి, సూరం ఉపేందర్‌రెడ్డి, చింతల సురేష్, వెలిదే సురేష్, రాయిపల్లి యాకయ్య, తోట రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు జయపాల్‌రెడ్డి, యాకూబ్ అలీ, స్వర్ణలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు, పీఆర్సీ పెండింగ్ బకాయిలు చెల్లించాలనే ప్రధాని డిమాండ్లతో ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజరాల నాగరాజు కోరారు. బుధవారం తొర్రూరులో ధర్నా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, తెమడ హరిబాబు, ఎనగాండ్ల నాగిరెడ్డి, వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

